

నువ్వు స్యూరుడిలా ప్రకాశించాలనుకుంటే ముందు స్యూరుడిలా మండడానికి సిద్ధపడాలి

- ఏపీజే అబ్దుల్ కలాం

REGD NO : APTEL 16144

జన స్వరం

పవర్

అక్షరమే ఆయుధం

www.janaswaram.com

పాఠకులకు విజ్ఞప్తి

జనస్వరం న్యూస్ తెలుగు దినపత్రిక నందు తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్ని కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి

మా మెయిల్ ఐడీ :

janaswaramnews@gmail.com

మొబైల్ నెంబర్ : 7013030690

సంపుటి : 2 | సంచిక : 42 | ఎడిటర్ : నరేష్ సాకే | తేది : 16-10-2023 | పేజీలు : 4

చేతులను తాళ్లతో కట్టేసుకుని లోకేశ్, బ్రాహ్మణి నిరసన

- ట్రెండింగ్‌లో 'న్యాయానికి సంకెళ్లు' హ్యాష్ ట్యాగ్
- స్కిల్ కేసులో చంద్రబాబు అరెస్ట్
- ఆదివారం న్యాయానికి సంకెళ్లు పేరిట టీడీపీ శ్రేణుల నిరసన
- చంద్రబాబు అరెస్ట్ అక్రమం అని నినదించిన వైనం
- హైదరాబాద్‌లోని తమ నివాసంలో నిరసన తెలిపిన లోకేశ్, బ్రాహ్మణి

హైదరాబాద్, అక్టోబర్ 15 (జనస్వరం) : టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్ర బాబును స్కిల్ కేసులో అరెస్ట్ చేయడాన్ని నిరసిస్తూ టీడీపీ శ్రేణులు నేడు న్యాయా నికి సంకెళ్లు కార్యక్రమంలో పాల్గొన్నాయి. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్, నారా బ్రాహ్మణి హైదరాబాదులోని తమ నివాసంలో చేతులను తాళ్లతో కట్టేసుకుని నిరసన తెలిపారు. న్యాయానికి సంకెళ్లు ఇంకెన్నాళ్లని వారు నినదించారు. చంద్రబాబు అరెస్ట్ అక్రమం అంటూ ఎలుగెత్తారు. కాగా, న్యాయా నికి సంకెళ్లు హ్యాష్ ట్యాగ్ ట్విట్టర్‌లో ఇండియా వైడ్‌గా నెంబర్ వన్ స్థానంలో ట్రెండింగ్ అవుతోందని టీడీపీ వెల్లడించింది. చంద్రబాబు అరెస్ట్‌కి నిరసనగా న్యాయానికి సంకెళ్లు అంటూ నారా లోకేశ్ ఇచ్చిన పిలుపు మేరకు ట్విట్టర్ వేదిక గా #NyayanikiSankelluForCBN అనే హ్యాష్ టాగ్‌తో వేల సంఖ్యలో ట్వీట్స్ వస్తున్నాయని వివరించింది. చంద్రబాబుకు నెటిజన్లు పెద్ద ఎత్తున మద్దతు పలుకుతున్నారని టీడీపీ పేర్కొంది.

చంద్రబాబు ఆరోగ్యంపై నిర్లక్ష్యం వద్దు

- జైలు అధికారులకు జనసేనాని సూచన
- ప్రభుత్వం అమానవీయంగా వ్యవహరిస్తోందని ఫైర్
- వైద్యుల నివేదికలనూ పట్టించుకోరా.. అంటూ మండిపాటు

మంగళగిరి, అక్టోబర్ 15 (జనస్వరం) : తెలుగు దేశం అధినేత చంద్రబాబు ఆరోగ్యంపై ప్రభుత్వం అమానవీయంగా వ్యవహరిస్తోందని జనసేన చీఫ్ పవన్ కల్యాణ్ మండిపడ్డారు. స్కిల్ డెవలప్ మెంట్ కేసులో చంద్రబాబు ప్రస్తుతం రాజమండ్రి జైలులో ఉన్న సంగతి తెలిసిందే. అయితే, జైలులో ఆయనకు సరైన వైద్యం అందడంలేదని చంద్రబాబు కుటుంబ సభ్యులతో పాటు టీడీపీ నేతలు ఆరోపిస్తున్నారు. చంద్రబాబు బరువు తగ్గారని, ఆయన ఆరోగ్యరీత్యా పలు అదనపు సౌకర్యాలు కల్పించాలని వైద్యులు సూచించినా అధికారులు పట్టించుకోవడంలేదని పవన్ కల్యాణ్ విమర్శించారు. జైళ్ల శాఖ అధికారుల వ్యాఖ్యలు ప్రభుత్వ తీరుకు అద్దం పడుతున్నాయని మండిపడ్డారు. చంద్రబాబు ఆరోగ్యం విషయంలో ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని తప్పుబట్టిన జనసేనాని.. కోర్టులు జోక్యం చేసుకుని ప్రభుత్వానికి తగు ఆదేశాలు జారీ చేయాలని కోరారు. వైద్యులు పూర్తి నివేదిక ఇవ్వాలని చంద్రబాబు కుటుంబ సభ్యులు అడిగినా అధికారులు స్పందించడం లేదని విమర్శించారు.

జనసేనతో సమన్వయం కోసం కమిటీ ఏర్పాటు చేసిన టీడీపీ

ఇటీవల చంద్రబాబు అరెస్ట్ కాగా, జైలులో చంద్ర బాబును పరామర్శించిన అనంతరం జనసేనాని పవన్ కల్యాణ్ టీడీపీతో పొత్తు పెట్టుకుంటున్నామని ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో, పొత్తు దిశగా టీడీపీ ముందడుగు వేసింది. జనసేనతో సమన్వయం కోసం నేడు టీడీపీ కమిటీని ఏర్పాటు చేసింది. దీనిపై ఏపీ టీడీపీ అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు వెల్లడించారు. టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు ఆదేశాల మేరకు జనసేన పార్టీతో సమన్వయం కోసం కమిటీని నియమించి నట్టు వెల్లడించారు. ఇరు పార్టీల సమన్వయం కోసం ఈ కమిటీ పనిచేస్తుందని తెలిపారు. కింజరాపు అచ్చెన్నాయుడు, యనమల రామకృష్ణుడు, పయ్యావు ల కేశవ్, పితాని సత్యనారాయణ, తంగిరాల సౌమ్య కమిటీలో సభ్యులుగా ఎన్నికయ్యారు.



నేటి అలంకారం

శ్రీ గాయత్రీ దేవి

ఇకనైనా మనుషుల్లా ప్రవర్తించండి

- చంద్రబాబు ఆరోగ్యంపై నారా రోహిత్ స్పందన
- 14 ఏళ్లు సీఎంగా చేసిన వ్యక్తి పట్ల ప్రభుత్వ తీరు అమానుషం అంటూ ఆగ్రహం
- ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేశారని వెల్లడి
- చంద్రబాబును ప్రజలే కాపాడుకుంటారని ఉద్ఘాటన

మంగళగిరి, అక్టోబర్ 15 (జనస్వరం) : టీడీపీ అధినేత చంద్రబాబు ఆరోగ్యం విషయంలో ఇటీవలి పరిణామాలపై నారా రోహిత్ తీవ్రస్థాయిలో స్పందించారు. 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా ప్రజలకు సేవలందించిన చంద్రబాబు పట్ల ఈ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు అమానుషం అని విమర్శించారు. తన రాజకీయ జీవితం అంతా ప్రజాసేవకే అంకితం చేసిన చంద్రబాబును అరెస్ట్ చేయడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేశారని పేర్కొన్నారు. "చంద్రబాబుపై అక్రమ కేసులు బనాయించి జైల్లో నిర్బంధించారు. ఆయన ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీయలేక, భౌతికంగా ఇబ్బంది పెడుతూ దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నారు. డీహైడ్రేషన్‌తో బాధపడుతున్న చంద్రబాబుకు తక్షణ వైద్య సాయం అవసరమని డాక్టర్లు చెపుతున్నా ఈ ప్రభుత్వ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. డాక్టర్లు ఇచ్చిన నివేదికను బయటపెట్టకపోవడంలో ఉన్న ఆంతర్యం కూడా ప్రజలకు అర్థమైంది. చర్మవ్యాధితో బాధపడుతున్న చంద్రబాబు పట్ల ప్రభుత్వ పెద్దలు చేస్తున్న అవహేళన వ్యాఖ్యలు విని ప్రజలు అసహ్యించుకుంటున్నారు. 74 ఏళ్ల వయసున్న ఆయనకు కనీస సౌకర్యాలు కల్పించడానికి కూడా ఈ ప్రభుత్వానికి చేతులు రాకపోవడాన్ని ఏమనాలి? న్యాయస్థానాలు ఆదేశాలు ఇచ్చేంతవరకు వసతుల ఏర్పాటు కోసం వేడుకోవాలా?" అంటూ నారా రోహిత్ ధ్వజమెత్తారు. చంద్రబాబు ప్రజల సంపద అని, ఆయనను ప్రజలే రక్షించుకుంటారని స్పష్టం చేశారు. మహోన్నత స్థాయి కలిగిన వ్యక్తిని ఇబ్బందులకు గురిచేస్తే సమాజం క్షమించదన్న విషయం గుర్తుంచుకోవాలని హితవు పలికారు. ఇప్పటికైనా కక్షలు, కార్పణ్యాలు వీడి మనుషుల్లా ప్రవర్తించండి... చంద్రబాబుకు అవసరమైన వైద్యసాయం అందించండి అంటూ పేర్కొన్నారు.

తెలంగాణలో మూడ్రోజుల పాటు

రాహుల్ గాంధీ, ప్రియాంక పర్యటన

- తెలంగాణలో ఎన్నికల కోలాహలం
- నవంబరు 30న పోలింగ్
- ప్రచార సన్నాహాల్లో ప్రధాన పార్టీలు
- ఈ నెల 18 నుంచి 20 వరకు రాహుల్, ప్రియాంక పర్యటన

హైదరాబాద్, అక్టోబర్ 15 (జనస్వరం) : తెలంగాణలో ఎన్నికల వేడి రాజుకుంది. అసెంబ్లీ ఎన్నికలకు నవంబరు 30న పోలింగ్ జరగనుండగా, ప్రధాన పార్టీలన్నీ ప్రచారాస్త్రాలను రంగంలోకి దించుతు న్నాయి. కాంగ్రెస్ అభ్యర్థులకు దన్నుగా ఆ పార్టీ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రా తెలంగాణకు వస్తున్నారు. రాష్ట్రంలో వారిరువురు మూడ్రోజుల పాటు పర్యటించనున్నారు. ఈ నెల 18, 19, 20 తేదీల్లో రాహుల్, ప్రియాంకల పర్యటన ఉంటుందని కాంగ్రెస్ వర్గాలు వెల్లడించాయి. తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జి మాణిక్ రావ్ ఠాక్రే స్పందిస్తూ, అక్టోబరు 18న ములుగు నుంచి కాంగ్రెస్ బస్సు యాత్ర ప్రారంభమవుతుందని తెలిపారు. మహిళా డిక్లరేషన్ లో భాగంగా రాహుల్ గాంధీ, ప్రియాంక ప్రసంగిస్తారని వివరించారు. కరీంనగర్, పెద్దపల్లిలో పాదయాత్ర, బహిరంగ సభల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. జగిత్యాల, ఆర్మూర్ లో రైతులతో రాహుల్ సమావేశం కానున్నారని... నిజామాబాద్ లో పాదయాత్ర, బహిరంగ సభ ఉంటాయని ఠాక్రే వెల్లడించారు.

శ్రీకాళహస్తిలో చీకట్లోనే సర్పదోష నివారణ పూజలు

- మహాలయ అమావాస్య సందర్భంగా పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు
- మరమ్మతుల కోసం విద్యుత్ సరఫరా నిలిపివేసిన అధికారులు
- ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకపోవడంతో భక్తుల అవస్థలు

శ్రీకాళహస్తి, అక్టోబర్ 15 (జనస్వరం) : మహాలయ అమావాస్య, రెండో శనివారం కావడంతో శ్రీకాళహస్తీర్వుడి దర్శనానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. వచ్చాక మాత్రం తీవ్ర అవస్థలు పడ్డారు. చీకట్లోనే పూజలు చేయించుకోవాల్సి వచ్చింది. మరమ్మతుల కోసం కరెంటు సరఫరా నిలిపివేసిన అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకపోవడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. దీంతో భక్తులు సర్పదోష నివారణ పూజలు చీకట్లోనే చేయించుకున్నారు. గంటల తరబడి విద్యుత్తు సరఫరా నిలిచిపోవడం, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకపోవడంతో అధికారులతో భక్తులు వాగ్వివాదానికి దిగారు.

బాలత్రిపురసుందరీ దేవిగా దుర్గమ్మ దర్శనం

విజయవాడ, అక్టోబర్ 15 (జనస్వరం) : దుర్గగుడిలో అంబరాన్నంటే దసరా సంబరాలు ఆరంభమయ్యాయి. బెజవాడ దుర్గమ్మ ఆదివారం బాలత్రిపురసుందరీదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ దుర్గమ్మను తొలి దర్శనం చేసుకున్నారు. గవర్నర్‌కు ఆలయ మర్యాదలతో అధికారులు స్వాగతం పలికారు. ఇంద్రకీలాద్రిపై ఈ నెల 23 వరకు శరన్నవరాత్రి ఉత్సవాలు జరగనున్నాయి.

దర్శించండి.. తరించండి

దుర్గమ్మ ఈ ఏడాది తొమ్మిది రోజుల్లోనే పది అవతారాల్లో దర్శనమివ్వనుంది. మొదటి రోజు ఆదివారం శ్రీబాలాత్రిపుర సుందరీదేవిగా, రెండో రోజు సోమవారం గాయత్రీ దేవి, మూడో రోజు అన్నపూర్ణాదేవి, నాలుగో రోజు మహాలక్ష్మీదేవి, ఐదో రోజు శ్రీమహాచండీదేవి, ఆరో రోజు అమ్మవారి జన్మనక్షత్రమైన మూలానక్షత్రం సందర్భంగా సరస్వతీ దేవి రూపంలో దర్శనమివ్వనున్నారు.

ఏడో రోజు లలితా త్రిపుర సుందరీదేవి, ఎని మిదో రోజు దుర్గాదేవి, తొమ్మిదో రోజు ఉదయం 4 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు మహిషాసుర మర్దినిదేవి, మధ్యాహ్నం ఒంటి గంట నుంచి రాత్రి 11 వరకు రాజరాజేశ్వరీదేవి రూపంలో దుర్గమ్మ భక్తులకు అభయం ఇవ్వనున్నారు.

తిరుమలలో వైభవంగా మొదలైన బ్రహ్మోత్సవాలు



తిరుమల, అక్టోబర్ 15 (జనస్వరం) : తిరుమలలో శ్రీ వేంకటేశ్వర స్వామివారి నవరాత్రి బ్రహ్మోత్సవాలు ఘనంగా కొన సాగుతున్నాయి. తొలిరోజు బంగారు తిరుచ్చిపై స్వామివారు ఆలయ వీధుల్లో విహరించారు. రాత్రి 7 నుంచి 9 గంటల వరకు పెద్దశేష వాహన సేవ జరగనుంది. ఆదివారం నుంచి ఈ నెల 23 వరకు జరిగే వేడుకల్లో భాగంగా నిత్యం ఉద యం, రాత్రి వేళల్లో స్వామివారికి వాహన సేవలు వైభవంగా జరగనున్నాయి.

శోభాయమానంగా తిరుమల క్షేత్రం

శ్రీవారి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని తిరుమల క్షేత్రాన్ని విద్యుద్దీపాలు, పూల తోరణాలతో అలంకరించారు. శ్రీవారి ఆలయంలో విశేష పుష్పాలతో అలంకరణ చేపట్టారు. తితిదే పుష్ప, చిత్ర ప్రదర్శన భక్తులను ఆకట్టుకుంటోంది. తితిదే ఉద్యానశాఖ ఆధ్వర్యంలో హిందూ పురాణాలలోని అపురూప ఘట్టాలు ప్రత్యేకంగా నిలిచాయి. విజయవాడకు చెందిన ప్రముఖ కళాకారులు కృష్ణ ఈ ఏడాది బెల్ పెప్పర్స్, వంకాయలు, ముల్లంగి, చెర్రీ టమాటాలతో శ్రీమహాలక్ష్మి అమ్మవారిని రూపొందించారు. తితిదే ఫొటో ఎగ్జిబిషన్‌లో ఈ ఏడాది అలిపిరి, శ్రీవారిమెట్టు నడకమార్గాలు, వాహనసేవల సమయంలో యాత్రికుల భావోద్వేగాలు, తితిదే ఇటీవల చేపట్టిన కార్యక్రమాలను ప్రదర్శనలో ఉంచింది. శేషాచల అడవుల్లో నెలకొన్న తిరుమల ఆలయ అద్భుత దృశ్యాలను అటవీశాఖ ఏర్పాటు చేసింది.

పెదశేష వాహనంపై విహరించిన మలయప్పస్వామి

శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో మొదటి రోజైన ఆదివారం రాత్రి శ్రీదేవి భూదేవి సమేత శ్రీమలయప్పస్వామి పరమపద వైకుంఠనాథుని అలంకారంలో ఏడుతలల పెదశేషవాహనంపై తిరుమాడ వీధుల్లో విహరిస్తూ భక్తులను అనుగ్రహించారు. ఆదిశేషుడు తన పడగనీడలో స్వామివారిని సేవిస్తూ పాన్పుగా దాస్యభక్తిని చాటారు. ఆదిశేషుడు శ్రీహరికి మిక్కిలి సన్నిహితుడు. రామావతారంలో లక్ష్మణుడిగా, ద్వాపరంలో బలరాముడిగా శ్రీమన్నారాయణుడికి ఆదిశేషుడు మిక్కిలి సన్నిహితుడు. ఈయన శ్రీభూదేవి సహితుడైన శ్రీవేంకటేశ్వరుని వహిస్తూ తొలిరోజు భక్తులకు దర్శనమిచ్చారు. ఈ వాహన సేవలో తితిదే ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, ఈవో ధర్మారెడ్డి, పలువురు బోర్డు సభ్యులు పాల్గొన్నారు. స్వామివారి వాహనసేవకు ముందు కళాబృందాల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

జీవితం - ఫి"చ్రితం"



ఈ రోజు పంచాంగం వేళలు

తేదీ : 16 అక్టోబర్ 2023
తిథి : శుద్ధ విదియ (తె. 01:16 వరకు),
నక్షత్రం : స్వాతి (రా.07:37వ.కు),
బ్రహ్మముహూర్తం : తె 4.37 నుండి తె. 5:25 వరకు,
రాహుకాలం : ఉ.07:40 నుండి ఉ.09:07 వరకు,
యమగండం : ఉ.10:34 నుండి మ.12:01,
వర్జ్యకాలం : తె.00:12ల తె.02:05 17తా తె.01:28, తె.03:22

ఈ రోజు నమాజ్ వేళలు

తేదీ : 16 అక్టోబర్ 2023
ఫజర్ : తెల్లవారుజామున గం. 4:58
సూర్యోదయం : ఉదయం గం. 6:09
జొహర్ : మధ్యాహ్నం గం. 12:02
అసర్ : సాయంత్రం గం. 3:23
మఘ్రిబ్ : సాయంత్రం గం. 5:55
ఇష : రాత్రి గం. 7:07

జన స్వరం

విలేకరులు కావలెను

"జనస్వరం" ఈ-దినపత్రిక (వెబ్ పత్రిక) నందు పని చేయుటకు

రెండు తెలుగు రాష్ట్రాల్లో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి విలేకరులు కావలెను..

అసక్తి ఉన్న వారు సంప్రదించండి..

సాయి కల్యాణ్
ఫోన్ నెం : 7013030690
మేనేజింగ్ డైరెక్టర్
జనస్వరం మీడియా

ఎడిటోరియల్

జగనన్న కాలనీల్లో అవినీతి జలం!

- ఒక్క వర్షానికే మునక
- లబ్దిదారుల గగ్గోలు
- రూ. వేల కోట్లు వృధా
- కాలనీల పేరుతో కుంభకోణం
- డిజిటల్ సమరానికి ప్రజలు ఆయత్తం

'పేరు ప్రజలది! షేరు నేతలది!'... ఇదే వైసీపీ ప్రభుత్వం పనితీరు. ఏ పథకాన్ని తీసుకున్నా దాన్ని ప్రజల కోసమేనంటూ ప్రచారం చేసుకోవడం, లోపాయికారీగా దాని పేరిట వైసీపీ నేతలు కోట్లు దండుకోవడం అనేది నిత్యసత్యమని చెప్పడానికి ఒక్క 'జగనన్న కాలనీలు' పేరిట జరుగుతున్న వ్యవహారమే ప్రత్యక్ష సాక్ష్యం. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పుడు చాలా చోట్ల జగనన్న కాలనీలు జలమయమై, జగన్ ప్రభుత్వం నిర్వాకాన్ని ఎలుగెత్తి చాటుతున్నాయి. జగన్ హామీల్లో డొల్లతనాన్ని తేటతెల్లం చేస్తున్నాయి.

ఒక్క వర్షానికే మునకేసిన ఈ కాలనీల పేరిట జరిగిన భారీ కుంభకోణాన్ని బయట పెట్టడానికి 'జనసేన' ఆధ్వర్యంలో డిజిటల్ సమరానికి జనం ఆయత్తమవుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా జగనన్న కాలనీల దుస్థితిని ఫోటోలు, వాస్తవాలతో సహా వెలికి తీయడానికి జనం సైతం ఉవ్విళ్లూరుతున్న వేళ.. అసలు జగన్ హామీలేంటో, అవి నీరుగారిన తీరేంటో.. ఓసారి చూద్దాం!

ప్రచారం ఘనం... ఆచరణ హీనం

"ఇది గృహనిర్మాణ రంగంలోనే అపురూపం. దేశంలో ఎక్కడా లేని విధంగా పేదల కోసం ఇళ్లు కాదు.. ఏకంగా ఊళ్లనే నిర్మించబోతున్నాం" అంటూ ముఖ్యమంత్రి జగన్ ఊదరగొట్టారు. బడుగుల సొంత ఇంటి కలను సాకారం చేయడం కోసమే అవతారమెత్తినట్టు భారీ ప్రచారం చేసుకున్నారు.

పేదల్లో ఆశలు రేకెత్తించిన ఆ హామీల ప్రకారం చూస్తే... రాష్ట్ర వ్యాప్తంగా 17,000 ప్రాంతాల్లో జగనన్న కాలనీలను నిర్మించబోతున్నట్టు సొంత దినపత్రిక సహా అనేక ప్రచార మాధ్యమాల ద్వారా ఘనంగా ప్రకటించారు. ఈ కాలనీల్లో ఏకంగా 31 లక్షల ఇళ్లను నిర్మిస్తామంటూ జబ్బలు చరుచుకున్నారు. ఆ తర్వాత పలు చోట్ల శంకుస్థాపనలు చేశారు. పనులు సైతం మొదలు పెట్టారు. అలా వేర్వేరు చోట్ల వివిధ దశల్లో ఉన్న ఈ కాలనీల్లో అధికశాతం ఇప్పుడు నీటమునిగి జలాశయాలను తలపిస్తున్నాయి.

కుంభకోణం అడుగుజాడలివిగో..

జగనన్న కాలనీల గురించి సామాన్య జనం కలలు కంటుండగానే, మరో వైపు వీటి పేరు చెప్పి కోట్లాది రూపాయల ప్రజల సొత్తును దండుకోడానికి రంగం సిద్ధమైంది. జగన్ కాలనీలను నిర్మించాలంటే స్థలాల సేకరణ జరగాలి కదా? ఇక్కడే వైసీపీ నేతలు చకచకా పావులు కదిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పోరంబోకు స్థలాలు, నిరుపయోగంగా ఉన్న స్థలాలను ముందుగానే అతి తక్కువ ధరకు స్వాధీనం చేసుకున్నారు. ఆ తర్వాత ఆ భూములనే ప్రభుత్వానికి అధిక ధరలకు అమ్మి తద్వారా కోట్లాది రూపాయల ప్రజా ధనాన్ని కొల్లగొట్టారనే ఆరోపణలు సర్వత్రా వినిపిస్తున్నాయి.

కొన్ని చోట్లయితే ఆఖరికి చెరువుల స్థలాలను కూడా చవక ధరలకు కొని ఆపై వాటినే ప్రభుత్వానికి ఎక్కువ ధరకు అమ్ముకున్నారనేది ఆయా ప్రాంతాల్లో అందరికీ తెలిసిన బహిరంగ రహస్యంగా మారింది. ఇదంతా పేదల పేరిట, వారికి ఇళ్లను నిర్మించి ఇవ్వడమనే హామీ పేరిట జరిగిన భారీ కుంభకోణమని ప్రతిపక్షాలు సహా అనేక మంది నిరసనలు తెలిపినా ప్రభుత్వం పెడచెవిన పెట్టి ముందుకు సాగింది. అలా అవకతవకల మయంగా జరిగిన స్థలాల సేకరణ కారణంగా ఇప్పుడవన్నీ కాస్తంత వర్షానికే మునిగిపోయి వైసీపీ ప్రభుత్వం నిర్వాకాన్ని నిలువెత్తు నీటిలో ప్రతిబింబిస్తున్నాయి. ఇక ఈ కాలనీల్లో నిర్మాణ కాంట్రాక్టులన్నీ వైసీపీ నేతల బినామీ పేర్ల మీదనే జరుగుతున్నాయనేది కూడా అందరికీ తెలిసిన విషయమే. కాంట్రాక్టులు అందుకున్న నేతలు నాణ్యత లేకుండా అరకొరగా పనులు చేయడంతో చాలా చోట్ల రోడ్లు సైతం కొట్టుకుపోయాయి. ఇక ఇతర సదుపాయాల గురించి చెప్పేదేముంటుంది? అలా ఆయా ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పన కోసం రూ. 89 వేల కోట్లను ఖర్చు చేస్తున్నట్టు ప్రభుత్వం ప్రకటనల ద్వారా ప్రచారం చేసుకుంటోంది. ఈ మధ్యనే ఈ కాలనీలను మెరక చేయడానికి రూ. 2200 కోట్లను ఖర్చు చేసినట్లు కూడా ప్రచారం చేసుకున్నారు. మరి అన్ని వేల కోట్ల రూపాయలు పోసి మెరక చేస్తే ఇప్పుడు వర్షాలకు ఎందుకు మునిగిపోయాయనేది జవాబు లేని ప్రశ్నగానే మిగులుతోంది. ఇక కాలనీల్లో రోడ్లు, వీధిదీపాలు, పార్కులు, లైబ్రరీలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ఆరోగ్య కేంద్రాలు నెలకొల్పుతామని ప్రచారం చేసుకున్నా, చాలా చోట్ల వాటి జాడే కానరావడం లేదు. పైగా కొన్ని చోట్ల రోడ్ల నిర్మాణానికి కొంత వాటా చెల్లించాలంటూ స్థానిక నేతలు లబ్దిదారులపై ఒత్తిడి తెస్తున్నారనే విమర్శలు కూడా ఉన్నాయి. ఎవరైనా ఇదేమిటని ప్రశ్నిస్తే, అసలు పట్టాలనే రద్దు చేయగలమనే బెదిరింపులకు కూడా నేతలు ఒడిగడుతున్నారని చాలా చోట్ల లబ్దిదారులు వాపోతున్నారు.

కాలనీల్లో కన్నీటి ఆనవాళ్లు...

రాష్ట్రవ్యాప్తంగా అనేక చోట్ల జగనన్న కాలనీలు చెరువులను తలపిస్తున్నాయి. లోతట్టు ప్రాంతాల్లోని లేఅవుట్లన్నీ నీట మునకేశాయి. ఆఖరికి ముఖ్యమంత్రి జగన్ స్వయంగా ప్రారంభించిన తూ.గో.జిల్లా కొత్తపల్లి మండలం కొమరగిరిలో స్థలాలు సైతం ఎక్కడేవి ఉన్నాయో తెలియనంతగా ముంపులో మునిగితేలుతున్నాయంటే పరిస్థితిని వేరే చెప్పక్కరలేదు. ఈ జిల్లాలో మొత్తం 373 లే అవుట్లు ఉండగా వీటి చదును పేరుతో రూ. 350 కోట్లు వెచ్చించారు. మొత్తం లే అవుట్లలో 64,276 ఇళ్లలో పూర్తయినవి కేవలం 18 వేలు మాత్రమే. జిల్లా వ్యాప్తంగా వేల ఎకరాలను రూ. 800 కోట్లు పెట్టి సేకరించారు. ఇందుకు ప్రభుత్వ భూములు అందుబాటులో లేకపోవడంతో ప్రైవేటుగా సేకరించారు. ఈ క్రమంలో వైకాపా నేతలు కారు చౌకగా ఎకరం రూ. 10 లక్షల నుంచి రూ. 16 లక్షల వరకు కొనుగోలు చేసి అవే భూములను ప్రభుత్వానికి ఏకంగా రూ. 42 లక్షల మేరకు అమ్మి సొమ్ము చేసుకున్నారు. తీరా ఇప్పుడు చూస్తే కరప, సామర్లకోట, పిఠాపురం, తుని, ఏలేశ్వరం, పెదపూడి, కాజులూరు, రౌతులపూడి, తుని మండలాల్లో ఏ లే అవుట్ చూసినా నీళ్లతో నిండిపోయి జలాశయాలను తలపిస్తున్నాయి. ఒక్క ఈ జిల్లాలో పరిస్థితిని బట్టి చూస్తే రాష్ట్ర వ్యాప్తంగా ఇదే తంతు కనిపిస్తోంది.

- శ్రీకాకుళం జిల్లాలో 834 లే అవుట్లలో 74,811 ఇళ్ల నిర్మాణానికి స్థలాలు కేటాయించారు. అయితే ఇవన్నీ కొండలు, గుట్టలు, చెరువులకు ఆనుకుని ఉన్న లోతట్టు ప్రాంతాల్లోవే కావడంతో దాదాపు అన్నీ వర్షం నీటికి మునిగిపోయి కనిపిస్తున్నాయి.
- మచిలీపట్నం సమీపంలోని కరగ్రహారంలో 354 ఎకరాల్లోని లే అవుట్లలో మోకాటి లోతున నీరు చేరడంతో నిర్మాణ పనులు నిలిచిపోయాయి.
- బందరు మండలం రుద్రవరం కాలనీల్లో దారులన్నీ నీటిలో ఉన్నాయి.
- గుడివాడ మున్సిపాల్టీ పరిధిలోని మల్లాయపాలెంలో 108 ఎకరాల్లో అరగజం లోతున నీరు చేరడంతో లబ్దిదారులు నానా పాట్లూ పడుతున్నారు.
- గన్నవరం నియోజకవర్గం కేసరపల్లిలో 70 ఎకరాలకు పాతిక ఎకరాలు మునకేశాయి.
- ఏలూరు దగ్గరి కైకలూరు కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ లేక చిన్న వర్షానికి సైతం నీరు నిలిచిపోతోంది. ఇక్కడ 2500 గృహాలకు 650 పూర్తయ్యాయి.
- ఇలా దాదాపు ఏ జిల్లా చూసినా జగనన్న కాలనీల్లో ఇలాంటి పరిస్థితులే ఉన్నాయి. విజయనగరం, కృష్ణా, గుంటూరు, పశ్చిమ గోదావరి, కర్నూలు, బాపట్ల, ఎన్టీఆర్ జిల్లాలోని జగనన్న కాలనీల్లో కూడా ఇదే దుస్థితి. అనేక చోట్ల కాలనీల దగ్గరకు వెళ్లే దారి కూడా లేకుండా పోయింది. నీరు లాగితేనే కానీ పునాదులు, నిర్మాణాలు ఏ స్థితిలో ఉన్నయో తెలియనంతగా ముంపు ఉంది.

సమరానికి జనసేన సై...

ఈ నేపథ్యంలో జగనన్న కాలనీల పేరుతో జరిగిన అవినీతిని, కాలనీల దుస్థితిని బయటపెట్టడానికి డిజిటల్ సమరానికి జనసేన పిలుపునిచ్చింది. రాష్ట్ర వ్యాప్తంగా జగనన్న కాలనీల దగ్గరకు జనం చేరుకుని ఫొటోలను తీసి సోషల్ మీడియా ద్వారా వైరల్ చేయాలని జనసేనాని పవన్ కళ్యాణ్ ఆదేశించారంటూ ఆ పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ ప్రకటించి ప్రజా సమరానికి తెరతీశారు.

కాపు ఉత్తమ విద్యార్థులకు ప్రతి ఏటా లక్ష రూపాయల స్కాలర్ షిప్

తిరుపతి, అక్టోబర్ 15 (జనస్వరం) : ఉత్తమ ప్రతిభ కనపరిచిన కాపు విద్యార్థులకు స్కాలర్ షిప్ కోసం ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ ప్రతి ఏటా లక్ష రూపాయలు విరాళాన్ని ప్రకటించారు. ఆదివారం తిరుపతిలోని ఓ ప్రైవేటు హోటల్‌లో జరిగిన ఎపి కాపు టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రథమ వార్షికోత్సవ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కాపులంతా ఐక్యంగా ఉంటూ చదువుకోలేని యువతీ యువకులకు ఆర్థికంగా అండగా నిలవాలన్నారు. ప్రతి ఒక్కరికీ వారి కులాన్ని ప్రేమించే హక్కు ఉందని, అలాగే ప్రతి కులాన్ని గౌరవించే బాధ్యత ఉందన్నారు. తమకంటే ఎదిగిన కులాలను ప్రేరణగా తీసుకొని అభివృద్ధి చెందాలన్నారు. తమకంటే కింది స్థాయిలో ఉన్న వారికి అండగా నిలబడి ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. విద్యాదానం చేయడమనేది చాలా అదృష్టమని అందుకే ప్రతి ఏటా కాపు విద్యార్థుల చదువుల కోసం లక్ష రూపాయల విరాళాన్ని ఇస్తానని ప్రకటించారు. అంతకు ముందు ఆయన మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, కాపు నేతలు ఆమంచి స్వాములు, మంగబాబు, దొరరాజు, ఫణీంద్ర కుమార్, నారాయణరావులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ చిత్తూరు జిల్లా గౌరవ అధ్యక్షులు కృష్ణయ్య, జిల్లా కార్యదర్శి ఆనంద్, తిరుపతి నగర కార్యదర్శి రవి, జనసైనికులు వీరామహిళలు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు అడిగి తెలుసుకుంటున్న డాక్టర్ కందుల

విశాఖపట్నం, అక్టోబర్ 15 (జనస్వరం) : విశాఖ దక్షిణ నియోజకవర్గంలో పవనన్న ప్రజా బాట కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుంది. నియోజకవర్గ జనసేన నాయకులు 32వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు ఆధ్వర్యంలో చేపడుతున్న ఈ కార్యక్రమం 94వ రోజుకు చేరుకుంది. ఈ కార్యక్రమంలో భాగంగా 39వ వార్డు ఫ్రీ రోడ్డులో తల్లిదండ్రులు లేని పెళ్లి కుమార్తె హేమకు బంగారు తాళిబొట్టు, పసుపు కుంకుమ, పట్టుచీర, జాకెట్టు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కందుల నాగరాజు మాట్లాడుతూ ప్రజా సంక్షేమ జనసేన పార్టీ లక్ష్యమని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధి కోసం జనసేన అధికారంలోకి రావాలని అన్నారు. ప్రజలు కూడా ఈ ప్రభుత్వం వస్తే తమకు న్యాయం జరుగుతుందనేది ఆలోచిస్తున్నారని తప్పకుండా వచ్చి ఎన్నికలలో అధికార మార్పు తప్పదని పేర్కొన్నారు. నియోజకవర్గంలో తను చేపడుతున్న పవనన్న ప్రజా బాట కార్యక్రమానికి ప్రజల నుంచి అపూర్వ స్పందన వస్తుందని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి తప్పకుండా చొరవ చూపిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు ప్రణీత్, జయ, పద్మ, లలిత, అరుణ, కుమారి, రమణి, టి.అప్పారావు, మణి, వెంకటేష్, కందుల కేదార్నాథ్, కందుల బద్రీనాథ్, గణేష్, అప్పలరాజు, కాసుబాబు, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.



చంద్రబాబు ఆరోగ్యంపై
హెల్త్ బులిటెన్ విడుదల

రాజమహేంద్రవరం, అక్టోబర్ 15 (జనస్వరం) : తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం కేంద్ర కారాగారంలో ఉన్న టీడీపీ అధినేత చంద్రబాబు ఆరోగ్యంపై జైలు అధికారులు ఆదివారం సాయంత్రం హెల్త్ బులిటెన్ విడుదల చేశారు. ప్రస్తుతం చంద్రబాబు ఆరోగ్యం నిలకడగానే ఉందని, బరువు 67 కేజీలు ఉన్నారని పేర్కొన్నారు. విజయవాడ ఏసీబీ కోర్టు ఆదేశాల మేరకు ఆయన ఉన్న బ్యారక్‌లో టవర్ ఏసీ ఏర్పాటు చేసినట్టు తెలిపారు. చంద్రబాబుకు బీపీ 140/80, పల్స్ 70/నిమిషం, రెస్పిరేటరీ రేటు: 12/నిమిషం ఉందన్న వైద్యులు, ఆయన ఫిజికల్ యాక్టివిటీ కూడా బాగున్నట్లు బులిటెన్‌లో పేర్కొన్నారు. 'రాజమహేంద్రవరం కేంద్ర కారాగారంలో జ్యుడిషియల్ రిమాండ్‌లో ఉన్న చంద్రబాబు వీపు, నడుము, ఛాతీ, చేతులు, గడ్డం తదితర ప్రాంతాల్లో ఎర్రటి దద్దుర్లు, పొక్కులు ఏర్పడ్డాయి. దీంతో తీవ్రమైన దురద ఏర్పడింది. ఛాతీ, వీపు, పొట్ట, నడుము భాగాల్లో ఎర్రటి దట్టమైన దద్దుర్లు, పొక్కులు, గడ్డంపై ఎర్రటి దద్దుర్లు ఉన్నట్లు గమనించాం. రెండు అరచేతుల్లో చీము పొక్కులు చితికిపోవడం వల్ల దురద, శరీరమంతా తెల్లటి పొక్కులు, కొన్ని ప్రాంతాల్లో వేడి కురుపుల వల్ల ఇబ్బంది పడుతున్నారు' అని రాజమహేంద్రవరం జీజీహెచ్ చర్మ సంబంధ వైద్య నిపుణులు డాక్టర్ జి.సూర్యనారాయణ, డాక్టర్ సీహెచ్.వి.సునీత జైలు ఉన్నతాధికారులకు ఇటీవల నివేదిక ఇచ్చారు. ఈ నేపథ్యంలో చంద్రబాబు తరపు న్యాయవాదులు ఏసీబీ కోర్టును ఆశ్రయించగా.. చంద్రబాబు ఉన్న బ్యారక్‌లో టవర్ ఏసీ ఏర్పాటు చేయాలని న్యాయాధికారి శనివారం ఆదేశించిన విషయం తెలిసిందే.

ఆదిలాబాద్ పట్టణంలో భారీ చోరీ!

ఎదులాపురం, అక్టోబర్ 15 (జనస్వరం) : ఆదిలాబాద్ పట్టణంలోని నారాయణ ఎన్‌క్లేవ్స్‌లో ఆదివారం రాత్రి భారీ చోరీ జరిగింది. దాదాపు రూ. 23 లక్షల విలువైన నగలు, నగదును దుండగులు దోచుకెళ్లారు. కాలనీలో నివాసం ఉండే జి. కొమురయ్య ఆదివారం రాత్రి 7.50కి సమీపంలోని దుర్గామాత మండపానికి వెళ్లి అరగంటలో ఇంటికి తిరిగొచ్చారు. అంతలోపే దుండగులు ఇంటి తాళం పగలగొట్టి రూ. 11 లక్షల నగదు, 20 తులాల బంగారు ఆభరణాలు, 35 తులాల వెండి ఆభరణాలను దోచుకెళ్లారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ఆధారాలు సేకరించారు.

ఎస్సై తుది రాతపరీక్ష ప్రాథమిక కీ విడుదల

అమరావతి, అక్టోబర్ 15 (జనస్వరం) : ఏపీలో ఎస్సై ఉద్యోగాల తుది రాతపరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. శని, ఆదివారాల్లో విశాఖ, గుంటూరు, ఏలూరు, కర్నూలు నగరాల్లో నిర్వహించిన విషయం తెలిసిందే. మొత్తంగా ఈ పరీక్షలు రాసేందుకు 31,193 మంది అభ్యర్థులు అర్హత సాధించగా శనివారం (అక్టోబర్ 14) జరిగిన పేపర్-1 (ఇంగ్లిష్), పేపర్-2 (తెలుగు) పరీక్షలకు 30,585 మంది అభ్యర్థులు హాజరయ్యారు. రెండో రోజైన ఆదివారం (అక్టోబర్ 15) జరిగిన పేపర్-3 (అరిథ్‌మెటిక్, మెంటల్ ఎబిలిటీ) పరీక్షకు 30,569 మంది, పేపర్-4(జనరల్ స్టడీస్) పరీక్షకు 30,560 మంది హాజరయ్యారు. పేపర్-3, 4 పరీక్షల ప్రశ్నపత్రాలతో పాటు ప్రాథమిక కీలను ఏపీ ఎస్ఎల్‌పీఆర్‌బీ విడుదల చేసింది. సమాధానాలపై అభ్యంతరాలను అక్టోబర్ 18 సాయంత్రం 5 గంటల్లోగా నిర్ణీత ఫార్మాట్‌లో slprb ap.obj@gmail.comకు మెయిల్‌లో పంపాలని సూచించింది. అనంతరం తుది కీతో పాటు ఫలితాలు వెలువరించనున్నారు. ప్రశ్నా పత్రాలను అధికారిక వెబ్‌సైట్‌లో https://slprb.ap.gov.in/ అందుబాటులో ఉంచారు.

'న్యాయానికి సంకెళ్లు'..

హోరెత్తిన టీడీపీ నిరసనలు

అమరావతి, అక్టోబర్ 15 (జనస్వరం) : టీడీపీ అధినేత చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా ఆ పార్టీ నేతలు, కార్యకర్తలు వినూత్న నిరసన చేపట్టారు. 'న్యాయానికి సంకెళ్లు' పేరుతో నిరసనలు హోరెత్తించారు. చేతులకు తాళ్లు, రిబ్బన్లతో సంకెళ్లు వేసుకొని రాత్రి 7గంటల నుంచి 7.05 గంటల వరకు నిరసన వ్యక్తం చేశారు. ఈ దృశ్యాలను వీడియో తీసి సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేశారు. రాజమహేంద్రవరం తేదేపా కార్యాలయం వద్ద జరిగిన 'న్యాయానికి సంకెళ్లు' నిరసన కార్యక్రమంలో నారా భువనేశ్వరి, బుచ్చయ్య చౌదరి, చిన రాజప్ప, కోటేశ్వరరావు, విశాఖలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, విజయవాడలో ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, ఎంపీ కనకమేడల రవీంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు. తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాల్లో పార్టీ కార్యకర్తలు, చంద్రబాబు అభిమానులు నిరసనలో పాల్గొని.. 'బాబుతోనే నేను' అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. చంద్రబాబును అక్రమంగా జైల్లో పెట్టి, ప్రాణహాని తలపెట్టాలని కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. జగన్ గూబగుయ్యిమనిపించేలా 'న్యాయానికి సంకెళ్లు' కార్యక్రమానికి భారీ స్పందన వచ్చిందన్నారు. చంద్రబాబును అరెస్టు చేసిన 37 రోజులైనా ఇప్పటి వరకు ఒక్క ఆధారం కూడా చూపించలేకపోయారన్నారు. చంద్రబాబు బరువు తగ్గలేదని అబద్ధాలు చెబుతున్నారని ధ్వజమెత్తారు. ఆయన ఆరోగ్యం ఆందోళనకరంగా ఉన్నా.. వైద్య నివేదికను అధికారులు ఇవ్వట్లేదన్నారు.

ఆర్‌వీ కాలేజీ అఫ్ ఇంజనీరింగ్ కళాశాల లెక్చరర్‌కు
పీహెచ్‌డీ ప్రదానం



గుంటూరు, అక్టోబర్ 15 (జనస్వరం) : జిల్లాలోని చేబ్రోలు మండలంలోని ఆర్‌వీ కాలేజీ అఫ్ ఇంజనీరింగ్ కళాశాల లెక్చరర్ ఉన్నావా దినేష్ బాబు చైన్నెలోని సవీతా యూనివర్సిటీలో పీహెచ్‌డీ పూర్తి చేశారు. ఈ సందర్భంగా దినేష్ బాబుకు సవీతా యూనివర్సిటీ వారు పీహెచ్‌డీ ప్రదానం చేశారు. విషయం తెలుసుకున్న ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం దినేష్ బాబును అభినందించి, ఉన్నత స్థాయికి చేరుకోవాలని తెలిపారు.

ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ విమానం.. కరాచీలో ఎమర్జెన్సీ ల్యాండింగ్..!

దిల్లీ, అక్టోబర్ 15 (జనస్వరం) : దుబాయ్ నుంచి పంజాబ్‌లోని అమృత్‌సర్‌కు చేరుకోవాల్సిన ఓ ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ విమానం అత్యవసర పరిస్థితుల్లో పాకిస్థాన్‌లోని కరాచీలో ల్యాండ్ అయ్యింది. విమానంలో ఓ వ్యక్తి అస్వస్థతకు గురి కావడమే దీనికి కారణమని విమానయాన సంస్థ ప్రతినిధులు తెలిపారు. శనివారమే ఈ ఘటన చోటుచేసుకోగా ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. 'దుబాయ్- అమృత్‌సర్ విమానంలోని ఓ ప్రయాణికుడికి మార్గమధ్యలో అకస్మాత్తుగా వైద్యపరమైన సమస్యలు తలెత్తాయి. దీంతో వీలైనంత త్వరగా అతడికి వైద్య సాయం అందించేందుకుగానూ కరాచీ అత్యంత సమీపంలో ఉండటంతో విమానాన్ని అక్కడికి మళ్లించారు. ల్యాండింగ్ అయిన వెంటనే సంబంధిత వ్యక్తికి వైద్య సేవలు అందించారు. అనంతరం విమానాశ్రయ వైద్య సిబ్బంది అతడికి ప్రయాణించడానికి అనుమతినిచ్చింది. దీంతో విమానం కరాచీ నుంచి అమృత్‌సర్‌కు చేరుకుంది' అని విమానయాన ప్రతినిధులు తెలిపారు.

సీఎం కేసీఆర్‌తో మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య భేటీ

హైదరాబాద్, అక్టోబర్ 15 : ముఖ్యమంత్రి కేసీఆర్‌తో మాజీ మంత్రి, తెలంగాణ సీనియర్ రాజకీయ నేత పొన్నాల లక్ష్మయ్య మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. ప్రగతిభవన్‌కు వచ్చిన పొన్నాల దంపతులను ముఖ్యమంత్రి కేసీఆర్ సాదరంగా ఆహ్వానించి కాసేపు మాట్లాడారు. వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పార్టీలో తగిన గౌరవం దక్కలేదంటూ సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న పొన్నాల.. ఇటీవల కాంగ్రెస్‌కు రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. పార్టీని అమ్మకానికి పెట్టి ఒక వ్యాపార వస్తువులా మార్చేశారని, కాంగ్రెస్‌లో బీసీలకు అవమానం జరుగుతోందని, వాటిని తట్టుకోలేకనే పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు శుక్రవారం ఆయన మీడియాకు వెల్లడించారు. అనంతరం మంత్రి కేటీఆర్ శనివారం పొన్నాలను కలిసి.. సాదరంగా పార్టీలోకి ఆహ్వానిస్తున్నట్లు ప్రకటించారు. ఈ నేపథ్యంలోనే ముఖ్యమంత్రి కేసీఆర్‌తో పొన్నాల భేటీ అయ్యారు.



చెత్త పన్ను వేస్తున్నారు.. చెత్త తీయడం లేదు

- కరెంట్ బిల్లులు భారం అధికమైపోయ్యేంది
- నీటి కులళాయలు సరిగా రావడం లేదు
- ప్రభుత్వం మాత్రం నిమ్మకు నీరెత్తినట్టు వుందని
- జనసేన పార్టీ విజయవాడ నగర అధ్యక్షులు పోతిన మహేష్



విజయవాడ, అక్టోబర్ 15 (జనస్వరం) : ఇంటింటికి రాబోయే జనసేన ప్రభుత్వం రెండో విడతలో భాగంగా 57వ రోజు 48వ డివిజన్ అధ్యక్షులు కొరగంజి వెంకట రమణ ఆధ్వర్యంలో ఆంజనేయ వాగులో శ్రీ కార్యసిద్ధి విఘ్నేశ్వర ఆలయం దగ్గర నుండి ప్రారంభించి కొండ ప్రాంతంలో పర్యటిస్తూ ప్రజలను కలుస్తూ సమస్యలను జనసేన పార్టీ పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జి పోతిన వెంకట మహేష్ అడిగి తెలుసు కున్నారు. డివిజన్ అధ్యక్షులు కోరగంజి వెంకటరమణా మాట్లాడుతూ ఇంటింటికీ రాబోయే మన జనసేన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా పోతిన మహేశ్ 57 రోజులుగా కేవలం కొండ ప్రాంతంలో పర్యటిస్తూ వారి సమస్యలు తెలుసుకుంటూ పరిష్కారం దిశగా కృషి చేస్తున్నారని తెలియజేశారు. 48వ డివిజన్‌లో పలు ప్రాంతా లలో పర్యటించినట్లు తెలిపారు. ప్రజలందరికీ ఈ ప్రభుత్వం మీద విపరీతమైన వ్యతి రేకత ఉందని, స్థానిక ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాస్ రావును తిట్టిన తిట్టు తిట్టకుండా తిడుతున్నారని, ఇలాంటి చెత్త ఎమ్మెల్యేని చూడలేదని చెత్త పన్ను అయితే వేస్తున్నారు గాని చెత్త తీయడం లేదనిచ కరెంట్ బిల్లులు భారం అధికమైపోయిందని తెలిపారు. నీటి కులళాయలు సరిగా రావడం లేదని ప్రభుత్వం మాత్రం నిమ్మకు నీరెత్తినట్టు వుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు అందరూ కూడా ఈ సారి జగన్ ప్రభు త్వాన్ని గద్దె దించుతామని, పోతిన మహేష్‌ని వచ్చే ఎన్నికల్లో గెలిపించుకుంటామని అంటున్నారని తెలిపినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేవిన నాగరాజు, పాలేటి మోహన్ రావు, మరుపల్లి సింహాచలం, బత్తుల వెంకటేశ్వరరావు, నోచర్ల పవన్ కళ్యా ణ్, పీ.సత్తిరాజు, ఎం. దుర్గాప్రసాద్, దాసిన జగదీష్, జై కృష్ణ, గూడేల దుర్గారావు, తదితరులు పాల్గొన్నారు

వైభవంగా దేవి నవరాత్రులు ప్రారంభం

జి.కే వీధి, అక్టోబర్ 15 (జనస్వరం) : మండలంలోని రింతాడ గ్రామంలో దేవి నవ రాత్రులు ఘనంగా ప్రారంభమయ్యాయి. ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా దేవీ నవరాత్రుల్లో ఘనంగా ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసింది,కార్యక్రమానికి పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి భవాని భక్తులు, గ్రామ ప్రజలు అందరూ కలిసి దుర్గమ్మ వారికి దూప దీప నైవేద్యాలు, పల్లు, పూలు ప్రసాదాలు సమర్పించి దుర్గమ్మను మనసారా వారి కోరికలను మొక్కుకున్నారు.

అంగరంగ వైభవంగా ప్రారంభమైన

దసరా మహోత్సవ వేడుకలు

చీరాల, అక్టోబర్ 15 (జనస్వరం) : సంత బజారులోని, శ్రీ భద్రావతీ అమ్మవారి సమేత భావనా ఋషి స్వామి వారి దేవస్థానంలో, శ్రీ భద్రావతి అమ్మవారి శరన్నవ రాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. కలశ స్థాపన, అమ్మ వారిని ప్రత్యేకంగా అలంకరించి, పూజలు చేశారు. డాక్టర్ దాసరి రామకృష్ణ హను మాన్, ధర్మపత్ని నవనీత, కుమారుడు అభినవరాం, కుమార్తె అమూల్యలు కలశ స్థాపన దాతలు కాగా, మునగపాటి వెంకటేశ్వర్లు ధర్మపత్ని ఉమా దేవి కుమారుడు మోహన వెంకట సాయికుమార్‌లు అమ్మ వారి అలంకారానికి సహకారం అందిం చారు. కలువ తామర పూలు, అరటి ఆకులతో వేదికను, దేవస్థానాన్ని విద్యుత్ దీపా లంకరణతో అత్యంత సుందరంగా అలంకరించారు. పెద్ద సంఖ్యలో హాజరైన భక్తు లకు ఎటువంటి ఇబ్బంది లేకుం డా, నిర్వాహకులైన శ్రీ పద్మశా లీయ బహుత్తమ సంఘ ప్రతినిధులు తగిన ఏర్పాట్లు చేశారు.

అత్యంత భక్తిశ్రద్ధలతో బతుకమ్మ ఉత్సవాల సందడి

వేటపాలెం, అక్టోబర్ 15 (జనస్వరం) : చీరాల నియోజకవర్గ పరిధిలోని, వేటపాలెం మండలం, ఆణుమల్లి పేట శ్రీ మహా లక్ష్మమ్మ చెట్టు మందిరం వద్ద, అత్యంత భక్తిశ్ర ద్ధలతో బతుకమ్మ ఉత్సవాల సందడి ప్రారంభమైంది. శరన్నవరాత్రుల్లో భాగంగా, ప్రతి ఏటా ఇచ్చట బతుకమ్మ ఉత్సవాలను నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తు ంది. వేటపాలెం గ్రామం, ఆణుమల్లి పేటలోని, సుమారు 150 సంవత్సరాల చరిత్ర కలిగిన, అత్యంత పురాతన శ్రీ మహాలక్ష్మమ్మ తల్లి చెట్టు మందిరం నందు, బతుకమ్మ ఉత్సవాలను 55 సంవత్సరాల నుండి, నిర్వహించడం అనేది చాలా గొప్ప విషయం. బతుకమ్మ ఉత్సవాలలో అత్యధిక ప్రాధా న్యత పర్యావరణానికి ముఖ్య కారణం వృక్షా లు, పూలతో నివృతమైనది బతుకమ్మ పండుగ. అటువంటి చక్కటి ఆహ్లాదకరమైన ప్రాంతంగా, ఉద్యానవన తోటలు, ఫల సాయంతో కూడిన చెట్లు, చక్కటి వాతావ రణం గల ఆణుమల్లి పేటలో, ఆనాటి పెద్దలు అప్పటి మహిళల ఉత్సాహానికి తగ్గట్టు గా, బతుకమ్మ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించే వారు. ఇంతటి మహ త్తరమైన ఈ ఆణు మల్లి పేట మహాలక్ష్మమ్మ మందిరం, అనేది ఎందుకు విశిష్టత కలిగి ఉన్నది అని చెప్పాలంటే, నాలుగు కూడలిలో కలిగి ఉన్న మందిరం,అంతే కాకుండా శ్రీ మహాలక్ష్మి శక్తి ఈ మందిరానికి వాస్తురూపంలో ఒనగూరి ఉండటం విశేషం. అటువంటి పవిత్రమైన మహాలక్ష్మి అమ్మవారిని, యావత్ ప్రజలు వేప చెట్టు లో చూసుకుంటూ, కొలుచుకుంటున్న ఈ మందిరంలో, నేడు 56వ బతుకమ్మ ఉత్స వాలను మహిళలు ఎంతో సంతోషంతో, వారు సేకరించిన వివిధ రకాల పుష్పాలు, అదేవిధంగా వనమూలికలతో కూడిన వృక్షాల కొమ్మలు సేకరించి, బతుకమ్మను తయారు చేసుకుని, ఆణుమల్లి పేట వీధుల్లో ఊరేగిస్తూ సందడి చేసుకుంటూ, బతు కమ్మ పాటలు పాడుకుంటూ, పర్యావరణానికి ఈ మాసం ఎంతటి మేలైనదో, పం దగ ఎంత విశిష్టతతో కూడినదో, పాట రూపంలో ఆలపిస్తూ, బతుకమ్మను మంది రం నందు ప్రతిష్ట చేశారు. ప్రధానంగా అమ్మవారికి అత్యంత ప్రీతి పాత్రమైన పొం గలి, పులగం, కట్టె పొంగలి పెట్టి నివేదన చేసి, తదుపరిబాలిక పూజ నిర్వహించి, తదుపరి భక్తులకు ప్రసాద వినియోగం చేశారు. కార్యక్రమంలో మందిర అధ్యక్షులు ప్రత్తి వెంకట సుబ్బారావు, సెక్రటరీ నాగాంజనేయులు, కోడూరి నాగసాయి, మహి ళా కమిటీ అధ్యక్షురాలు రాజ్య లక్ష్మి, సెక్రటరీ అనంతలక్ష్మి, కోటేశ్వరమ్మ, తులసి, స్రవంతి, వంశీ, కృష్ణ కుమారి, గాయత్రి, మంజుల తదితర పాతతరం, యువతరం మహిళా మణులు పాల్గొని, అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు.

శ్రీ షిరిడి సాయి ద్వారకమై ట్రస్ట్ ఆధ్వర్యంలో

దసరా నవరాత్రులు

జూబ్లీహిల్స్, అక్టోబర్ 15 (జనస్వరం) : యూసఫ్ గూడా కృష్ణ కాంత్ పార్క్ నందు శ్రీ షిరిడి సాయి ద్వారకమై ట్రస్ట్ ఆధ్వర్యంలో దసరా నవరాత్రులు ఆదివారం ప్రారంభ మయ్యాయి. తొలిరోజు అమ్మవారిని మహాలక్ష్మి అవతారంలో అలంకరి ంచి హవన పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు బాల ప్రకాష్, గొల్లి మల్లారెడ్డి, జ్ఞానేశ్వర్, సాయిలు, రజని, లక్ష్మి పాల్గొన్నారు.

ఘనంగా బతుకమ్మ పండుగ వేడుకలు

జూబ్లీహిల్స్, అక్టోబర్ 15 (జనస్వరం) : అసెంబ్లీ నియోజకవర్గం యూసఫ్ గూడా డివిజన్ పరిధిలో వెంకటగిరిలో బతుకమ్మ పండుగ వేడుకలు ఘనంగా ప్రారం భమైయ్యాయి. తొలి రోజు ఎంగిలి పువ్వు బతుకమ్మ ను మహిళలు ఉత్సాహంగా ఆటలు ఆడి పాటలు పాడి జరుపుకున్నారు. మహిళలు తమ తమ్ బతుకమ్మ లను అందమును తీర్చిదిద్దే ఆట పాటలతో ఈ తొమ్మిది రోజుల జరుపుకుంటారని బీజేపీ నాయకులు బడుగు సతీష్ తెలిపారు.

పెన్షన్, నిత్యావసర సరుకుల పంపిణీ

చీరాల, అక్టోబర్ 15 (జనస్వరం) : చీరాల రామమందిరం వీధిలోని అవోపా కార్యా లయంలో, అవోపా ఆధ్వర్యంలో పేద ఆర్యవైశ్య వృద్ధులు, దివ్యాంగు లకు పెన్షన్స్ పంపిణీ కార్యక్రమం పండుగ వాతావరణంలా కోలాహాలంగా జరిగింది. నేరేళ్ల మోహనరావు, భాగ్యలక్ష్మి అవో పా బీద ఆర్యవైశ్య వికలాంగు లు, వృద్ధుల పెన్షన్ పథకం ద్వారా, రూ.200 నగదు, 2కేజీల బియ్యం, 14 రకాల నిత్యావసర సరుకు లను, శ్రీ సూరె బాలకృష్ణ దంపతుల సహకారంతో, 200 మందికి మద్దు వెంకట సుబ్బారావు (ఎం.ఎస్), కోట నాగేశ్వరరావు, మద్ది లక్ష్మీ ల చేతుల మీదుగా అందజే శారు. దాతలు సూరె అలేఖ్య, శ్రీలేఖ్య రు.లక్ష, వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్, ఇంగ్లాండ్ వారు బియ్యాన్ని అందజేశారు. కార్యక్రమంలో అధ్యక్షులు వలివేటి మురళీ కృష్ణ, కార్యదర్శి కోడూరి ఏకాం బరేశ్వర బాబు, కోశాధికారి పేర్ల వెంకట రామయ్య, మారుటూరి రాఘవేంద్రరావు, గురు ప్రసాద్, పోలిశెట్టి శ్యామసుందర రావు, పూర మస్తానురావు, గుర్రం మురళీకృష్ణ, భాగ్యలక్ష్మి, శోభా రాణి, సుగుణ, పద్మజ తదిత రులు పాల్గొన్నారు.

అబ్దుల్ కలామ్‌ని ఆదర్శంగా తీసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలి

మున్సిపల్ కౌన్సిల్ కో అప్షన్ సభ్యులు
షేక్ హుమయూన్ కబీర్

చీరాల, అక్టోబర్ 15 (జనస్వరం) : భారతరత్న భారత దేశ అణు శాస్త్ర పితామహులు అబ్దుల్ కలామ్‌ని ఆద ర్శంగా తీసుకుని, ప్రతి ఒక్కరూ ఉన్నత స్థాయికి ఎదగా లని, చీరాల మున్సిపల్ కౌన్సిల్ కో అప్షన్ సభ్యులు షేక్ హుమయూన్ కబీర్ పిలుపునిచ్చారు. డాక్టర్ ఏపీజె అబ్దుల్ కలామ్ జయంతి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కబీర్ మాట్లాడుతూ, అబ్దుల్ కలామ్ జయంతి వేడుకలను జరుపు కోవడం చాలా ఆనందంగా ఉందని, ఆయన ను పార్టీల కతీతంగా భారత రాష్ట్రపతిగా నియమించ డాన్ని బట్టి, ఆయన వ్యక్తిత్వం ఎంత గొప్పదో, అర్థం చేసుకోవచ్చున్నారు. పేద వానిగా పుట్టడం తప్పు కాదు పేదవానిగా మరణించడం తప్పు అని అబ్దుల్ కలామ్ చెప్పేవారన్నారు. తొలుత ఏపీజే అబ్దుల్ కలాం జయ ంతి వేడుకల సందర్భంగా, చీరాల ప్రభుత్వ వైద్యశాల లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వైద్యశాలలో రోగులకు బ్రెడ్స్, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అబ్దుల్ కలాం సేవా సమితి సభ్యులు షేక్ రియాజ్, శిఖా సురేష్, షేక్ సుభాని, షేక్ సలాం, మేరిగ ఇస్సాకు, సయ్యద్ గౌస్ భాషా, ఇలియాజ్, అన్సర్ బేగ్ తదితర అబ్దుల్ కలామ్ సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

ఏఎస్ పేట హైస్కూల్లో

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ఏఎస్ పేట, అక్టోబర్ 15 (జనస్వరం) : ఏఎస్ పేట మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2004 – 2005వ సంవత్సరంలో 10వ తరగతి చదు వుకున్న పూర్వక విద్యార్థులు అందరూ కలిసి ఘనంగా ఆత్మీయ సమ్మేళనం నిర్వహి ంచారు. పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన సందర్భంగా కేక్ కట్ చేసి.. చదువు కున్న జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ సంతోషం వ్యక్తం చేసుకున్నారు. ఈ సంద ర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ సుమారు 18 సంవత్సరాలు తర్వాత చదు వుకున్న జ్ఞాపకాలను ఒకరికొకరు గుర్తు చేసుకుంటూ సంతోషంగా సమయం గడప డం జరిగిందన్నారు. ఈ ఆత్మీయ సమ్మేళనానికి వచ్చిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్య వాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

కనకదుర్గమ్మ ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలి



చింతపల్లి అక్టోబర్ 15 (జనస్వరం) : విజయదశమిని పురస్కరించుకొని మం డల కేంద్రంలోని రంగా సెంటర్ వద్ద నవరాత్రుల సందర్భంగా ఆదివారం కనకదుర్గమ్మ విగ్రహ ప్రతిష్ట చేశారు. దసరా పర్వదినం సందర్భంగా నవరా త్రులు ప్రత్యేక పూజలు నిర్వహించేం దుకు తాత్కాలిక మందిరం ఏర్పాటుచేసి కనక దుర్గమ్మ అమ్మవారిని భక్తులు భవాని మాల ధారణ వారు, గ్రామస్తుల సమక్షంలో స్థానిక జడ్పిటిసి సభ్య డు పోతురాజు బాలయ్య ముఖ్యఅతిథిగా దుర్గమ్మ విగ్రహ ప్రతిష్ట జరిగింది ఈ కార్య క్రమంలో పలువురు భక్తులు పాల్గొని కనకదుర్గమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. భవాని భక్తులు దుర్గమ్మ స్తోత్రం చేస్తూ అభ్యర్థన ప్రార్థన జరిపారు. తొమ్మిది రోజులు పాటు జరిగే నవరాత్రి ఉత్సవాల సందర్భంగా విస్తృతంగా ఏర్పాట్లు చేశామని తెలిపింది.

చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనలు

రేణిగుంట, అక్టోబర్ 15 (జనస్వరం) : నిరంకుశ పాలనసాగిస్తున్న జగన్ రాజకీయ కక్షలు కుతంత్రాలు కుట్రలు ప్రపంచానికే తెలిసేవిధంగా "న్యాయానికి సంకెళ్లు" ఆది వారం రాత్రి 7 గంటల నుండి 7.05 నిమిషాల వరకు టీడీపీ తిరుపతి పార్లమెంట్ కార్యాలయంలో పార్లమెంట్ అధ్యక్షులు గొల్ల నరసింహయాదవ్ ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు చేతులకు "తాడు" "నల్ల రిబ్బను" కట్టుకొని "న్యాయానికి ఇంకెన్నాళ్లు సంకెళ్లు" అని నినదించుతూ హోరెత్తించారు. మీడియాతో మాట్లా డుతూ ఆరోగ్య సమస్యలతో సతమతమవుతున్న చంద్రన్న పరిస్థితిని వైద్యులు బహి రంగ పరచక దాగుడుమూతలు ఆడుతున్న అధికారుల ప్రవర్తనను మార్చుకొని తక్షణమే మెరుగైన వైద్యసదుపాయంతో పాటు వ్యక్తిగత వైద్యుల సలహాల మేరకు చంద్రన్నకు మౌలిక సదుపాయాలన్నింటిని కలిగించాలని కోరారు. ఊకా విజయ కుమార్, ఆంబూరు సింధూజ యశ్వంత్ రెడ్డి మాట్లాడుతూ అధికారం ఎవ్వరికి శాశ్వతం కాదని, జగన్ రెడ్డిని హెచ్చరిస్తూ నీ దుష్ట పాలనలో జరుగుతున్న అన్యా యాలు అక్రమాలను ప్రశ్నించిన వారందరిపైనా 307 కేసులను బనాయుస్తూ మాన సికంగా ముఖ్యంగా యువతను ఇబ్బందిపెడుతున్న నీ అధికారపీఠాన్ని కూకటివేళ్లతో పెకలించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చేజ ర్ల మనోహరాచారి, రాజయ్య, రామాయాదవ్ పెంచులయ్య, తులసీదాస్, గంధం బాబు, శ్రీనివాసులు, మునిక్రిష్ణ, మురళి, సురేష్, గిరీష్ కుమార్ పాల్గొన్నారు.

బాలా త్రిపుర సుందరి దేవి అలంకరణలో అమ్మవారు

పెదకాకాని, అక్టోబర్ 15 (జనస్వరం) : రాష్ట్రంలోనే పేరొందిన శివాలయాల్లో ఒకటైన పెదకాకానిలోని మల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో నిత్య పూజ లతో విరాజిల్లు తున్న భ్రమరాంబ అమ్మ వారు దేవి శరన్నవరాత్రుల్లో మొదటి రోజైన ఆదివారం భక్తులకు బాలా త్రిపుర సుందరి దేవిగా దర్శనమిచ్చారు. ఆలయానికి విచ్చేసే భక్తులకు నిత్య అన్నదానం, తీర్థ ప్రసాదాల విషయంలో, పరిశుభ్రత విషయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు ఆలయ సహాయ కమిషనర్ ఎన్.శ్రీనివాస్ రెడ్డి తెలియజేశారు. ఆల య పాలకమండలి చైర్మన్ ధర్మకర్తల మండలి చైర్మన్ అమ్మిశెట్టి శివశంకర్ మాట్లాడుతూ ఉత్సవాలను ఘనంగా నిర్వహించడానికి ధర్మకర్తల మండలి సభ్యులు తమ వంతు కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు గుజ్జుల సుబ్బా యమ్మ, కొమ్మూరి శివరత్నాలు, గంగవరపు మల్లేశ్వరరావు గుమ్మాళ్ళ వెంకటరావు చీడిపూడి అరుణ, తోట రవీంద్ర, పాలడుగు వెంకటేశ్వరరావు, కాట్రోతు పార్వతి తదితరులు పాల్గొన్నారు.

ముత్తంగి వస్త్రం బహుకరణ

అన్నవరం, అక్టోబర్ 15 (జనస్వరం) : శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానానికి ఆదివారం వ్రతపు రోహిత సంఘం ఆధ్వర్యంలో రూ.8.35 లక్షలు విలువ అయిన ముత్తంగి వస్త్రాల ను స్వామి అమ్మవార్ల కు ధరింపజేయా లని ప్రధాన అర్చకుడు, ఎ.సి డి.ఎల్.వి. రమేష్ బాబుకు అంద జేశారు. సోమవా రం నుండి భక్తులకు ముత్తంగి వస్త్రాలకు ఉదయం 5.30 గంటల కు శాస్త్రోక్తం పూజలు శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామి ముత్తంగి సేవ ప్రథమం గా విశేష పూజ నిర్వహిస్తారని ఎసి తెలిపారు. భక్తులందరూ సోమవా రం ఉదయం 6గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు స్వామివారిని ముత్తంగి వస్త్రాలతో దర్శించుకుని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.

కృతజ్ఞతార్పణల పండగ వేడుకలో పవిత్ర రెడ్డి

రేణిగుంట, అక్టోబర్ 15 (జనస్వరం) : రేణిగుంట టౌన్ పరిశుద్ధ యోహాను లూథరన్ చర్చ నందు జరి గిన ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్న రేణిగుంట మండల వైసీపీ ఇంఛార్జి బియ్యపు పవిత్ర రెడ్డి దుశాలువతో ఘనంగా సత్కరించిన నాయకులుఈ కార్యక్రమంలో రేణిగుంట మండల ఎంపిపి హరిప్రసాద్ రెడ్డి, సర్పంచ్ నగేష్, పట్టణ అధ్యక్షులు ప్రభాకర్, తిరుపతి జిల్లా మైనారిటీ అధ్యక్షులు రసూల్, పట్టణ మైనార్టీ అధ్యక్షులు రఫీ, ఎంపీటీసీ నాగరాజు, దయాకర్ రెడ్డి, జాన్ బాబు, ఈశ్వరి, వంశీ, ఇన్బా, మని తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ దుష్ప్రచారం మానుకోవాలి

సర్పంచ్ పుష్పలత

చింతపల్లి అక్టోబర్ 15 (జనస్వరం) : సీఎం జగన్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగన న్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులు వక్రీకరించి దుష్ప్ర చారం చేయడం దుర్మార్గమైన చర్య అని స్థానిక సర్పంచ్ దురియా పుష్పలత అన్నారు. ఆదివారం ఆమె మాట్లాడుతూ మునుపెన్నడూ లేని, గతంలో ఏ ప్రభుత్వం ఆలో చన చేయని విధంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి పేద, బడు గు, బలహీన వర్గాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు చేరువ చేస్తుంటే టీడీపీ నాయ కులు ఆ కార్యక్రమాన్ని వక్రీకరించడం, దుష్ప్రచారం చేయడం తగదన్నారు. గతం లో టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు ఎంతోమంది మృత్యువాత పడినా ఇటువంటి బృహత్తర పథకాలు పెట్టి ప్రజలకు మెరుగైన వైద్యం అందించలేని ప్రతిపక్షాలు ఉని కి కోసం అసత్య ప్రకటనలు చేయడం దుర్మార్గమైన చర్య అని ఆరోపించారు. జగన న్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో లబ్ధి పొందిన రోగులు టీడీపీ ప్రచారాన్ని గమని స్తున్నారన్నారు. రాబోవు సార్వత్రిక ఎన్నికలలో టీడీపీకి డిపాజిట్లు రావని ఆమె జోస్యం చెప్పారు. ఈనెల 19న చిన్నగెడ్డ సచివాలయంలో, 20న అంతర్ల మండల పరిషత్ పాఠశాల ఆవరణంలో నిర్వహించే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఆయా సచివాలయాల పరిధిలోని గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

సాఫ్ట్ టెన్నిస్‌ను అధికారిక ఒలింపిక్ క్రీడగా పరిచయం చేసే ప్రయత్నాలు ప్రారంభం

- ఇటీవల చైనాలో జరిగిన ఆసియా క్రీడల్లో అద్భుతంగా రాణించిన భారత ఆటగాళ్లు
- భారత్‌లో ఒలింపిక్స్‌ను నిర్వహించేందుకు తీవ్రంగా కృషి చేస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ
- విజయవాడలో 18వ సాఫ్ట్ టెన్నిస్ జూనియర్ నేషనల్స్ ప్రారంభోత్సవంలో ఫెడరేషన్ అధ్యక్షుడు, గుజరాత్ ఎమ్మెల్యే మహేశ్ కస్వాలా

విజయవాడ, అక్టోబర్ 15 (జనస్వరం) : విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ కార్పొరేషన్ (ఐజీఎంసీ) స్టేడియం లో బాలబాలికల 18వ జూనియర్ నేషనల్ సాఫ్ట్ టెన్నిస్ ఛాం పియన్‌షిప్‌ను ఆంధ్రప్రదేశ్ ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్మన్, విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు ఆదివారం ప్రారంభించారు. టోర్నీ ప్రారంభానికి గుర్తుగా సాఫ్ట్ టెన్నిస్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ప్రెసిడెంట్ మరియు గుజరాత్ ఎమ్మె ల్యే మహేష్ కస్వాలా విష్ణుతో మ్యాచ్ ఆడారు. ఐదు రోజుల పాటు జరిగే ఈ చాంపియన్‌షిప్‌లో 23 రాష్ట్ర జట్లు పాల్గొం టున్నాయి. ఈ సందర్భంగా చైనాలో జరిగిన ఆసియా క్రీడల్లో భారత మహిళా జట్టుకు ప్రాతినిధ్యం వహించిన అనూషను ఎమ్మెల్యేలు మల్లాది విష్ణు, మహేష్ కస్వాల ఘనంగా సన్మానిం చారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ సాఫ్ట్ టెన్నిస్ అసోసియేషన్ చైర్మన్ దారం నవీన్ కుమార్, ప్రధాన కార్యదర్శి డి.దిలీప్ కుమార్ అతిథులు విష్ణు, కస్వాలను క్రీడాకారులందరికీ పరిచ యం చేశారు. ఐదు రోజుల పాటు జరిగే ఈ టోర్నీ ఐజీఎంసీ స్టేడియం ఆవరణలోని టెన్నిస్ కాంప్లెక్స్‌లో ఫ్లడ్‌లైట్ల వెలుగు లో జరుగుతోంది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కస్వాలా మాట్లాడుతూ.. ఒలింపిక్స్‌లో సాఫ్ట్ టెన్నిస్ క్రీడను ప్రవేశపెట్టేందుకు సాఫ్ట్ టెన్నిస్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా కృషి చేస్తుందన్నారు. ఇందుకోసం త్వరలో అంతర్జాతీయ ఒలింపిక్ కౌన్సిల్‌తో మాట్లాడేందుకు సమాఖ్య చర్యలు తీసుకుంటోం దన్నారు. చైనాలో ఇటీవల ముగిసిన 19వ ఆసియా క్రీడల్లో 100కు పైగా పతకాలు సాధించినందుకు భారత బృందాన్ని అభినందించారు. టోర్నమెంట్‌లో భారత సాఫ్ట్ టెన్నిస్ జట్లు మంచి ప్రదర్శన కనబరిచాయని, భారత మహిళల జట్టుకు ప్రాతినిధ్యం వహించిన అనూష క్వార్టర్ ఫైనల్‌లో రాణించి ఐదో స్థానాన్ని కైవసం చేసుకుందని తెలిపారు. 2034లో ఒలింపిక్స్‌ను భారత్‌లో నిర్వహించే ఆలోచనలో ప్రధాని నరే ంద్ర మోదీ ఉన్నారని, దీనికి సంబంధించి భారత ఒలింపిక్ సంఘం ప్రతినిధులతో చర్చలు ప్రారంభించారని కస్వాలా తెలి పారు. అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు, స్థానిక సంస్థలు అత్యుత్తమ క్రీడాకారులను ఆదుకోవాలని, స్థానికంగా క్రీడలు ప్రోత్సహిం చాలని ఆయన అభ్యర్థించారు. అన్ని రాష్ట్రాల్లో క్రీడా మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. క్రీడలు, ఆటలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అండగా నిలుస్తున్నారని ఏపీ ప్రణాళికా సంఘం చైర్ పర్సన్, విజయ వాడ సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు, నగదు ప్రోత్సాహకాలు అందిస్తూ అంతర్జాతీయ పతక విజేతలను ప్రోత్సహిస్తున్నాడు. ఈ కార్యక్రమంలో సాఫ్ట్ టెన్నిస్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా కోశాధికారి విజయ్ సోలం కి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎన్‌జీ వేగ్డా, సాఫ్ట్ టెన్నిస్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా మాజీ అధ్యక్షుడు మక్వానా, ఎన్టీఆర్ జిల్లా స్పోర్ట్స్ అథారిటీ చీఫ్ కోచ్ ఎస్ఏ అజీజ్ పాల్గొన్నారు.

జగన్ రెడ్డి మాటలను తీవ్రంగా సరికాదు

ఆళ్ళగడ్డ నియోజవర్గం జనసేన నాయకులు

ఆళ్లగడ్డ, అక్టోబర్ 15 (జనస్వరం) : సీఎం జగన్ కాకినాడలో ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ వ్యక్తిగత జీవితం మీద మాటలను తీవ్రంగా వ్యతిరేకించారు. జగన్మోహన్ రెడ్డి మీ కుటుంబంలో మీ తాతకి ఎన్ని పెళ్లిళ్లు, బాబాయ్ కి ఎన్ని పెళ్లిళ్లు, మీ చెల్లికి ఇన్ని పెళ్లిళ్లు చేసుకున్నారని మీ కుటుంబ సభ్యుల వ్యక్తిగతల జీవితాల గురించి ఏరోజైనా పవన్ కళ్యాణ్ మాట్లాడారా అని ప్రశ్నించారు. మీ కుటుంబ సభ్యులకు పవన్ కళ్యాణ్‌కి వారి తల్లిదండ్రులు సంస్కారం నేర్పారని నీలాగా సంస్కారహీనంగా మాట్లాడరని హెచ్చరించారు. ప్రజలు మిమ్మల్ని గుడ్డిగా నమ్మి 151 ఎమ్మెల్యే సీట్లు 30 పార్లమెంట్ సభ్యులు నుంచి కూడా పదేపదే పవన్ కళ్యాణ్‌ని ప్యాకేజి స్టార్, దత్తపుత్రుడు, పెళ్లిళ్ల గురించి మాట్లాడుతున్నారంటే మీ చేతగానితనానికి ఇంతకంటే నిదర్శనం ఏముంటుందని తెలియజేశారు. ఇంత ప్రజా మద్దతు బలం ఉన్న మీరు చైతన్యతే ప్రజలకు హామీలు ఇచ్చిన టువంటి ప్రత్యేక హోదా పోలవరం ప్రాజెక్టు రాజధాని నిర్మాణం చేయండి అని సూచించారు. నిరుద్యోగ ఉద్యోగ యువతకు ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ రిలీజ్ చేసి రెండు లక్షల 30 వేల ఉద్యోగాలు కల్పిస్తామన్నారు ఇచ్చారని ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లో సిపిఎస్ రద్దు చేస్తామన్నారు చేశారా అని ప్రశ్నించారు. ఇవన్నీ వదిలేసి పవన్ కళ్యాణ్‌ని పదే పదే ప్యాకేజీ ఇస్తారు దత్త పుత్రుడు పెళ్లిల వ్యక్తిగత జీవితం గురించి మాట్లాడం తప్ప ఏం చేతగాని ముఖ్య మంత్రిగా చరిత్రలో నిలిచిపోవద్దని తెలియజేశారు. పవన్ కళ్యాణ్ గతంలో కొద్ది మంది వాలంటీర్ల మీద మాట్లాడిన వ్యాఖ్యలకు ఆళ్ళగడ్డ నియోజకవర్గంలో వాలంటరీల ముసుగులో వైసిపి నాయకులు పవన్ కళ్యాణ్ ఫోటోలో ఉన్నటువంటి బ్యానర్లను కాల్చి చెప్పులతో దాడి చేశారని మీరు అవమానపరిచింది పవన్ కళ్యాణ్‌ని ఒకరిని కాదని మెగా అభిమాల ఆత్మగౌరవాన్ని మీద దెబ్బ కొట్టిన ఆళ్ళగడ్డ స్థానిక ఎమ్మెల్యే ఓటమిని ఆళ్ళగడ్డ జనసైనికులు బాధ్యతగా తీసుకుంటామని 2024లో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో జనసేన టిడిపి ఉమ్మడి ప్రభుత్వం సాధించబోతున్నామని వైసీపీ ప్రభుత్వం మళ్ళీ అధికారంలోకి రాకుండా జన సైనికులు బాధ్యత తీసుకుంటామని తెలియజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న జనసేన నాయకులు మహబూబ్ బాషా, వెంకటసుబ్బయ్య, కుళాయి రెడ్డి, నయమత్ ఖాన్, లోకేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల్ జనసేన పార్టీ బలోపేతానికి కృషి చేయండి

ఉప్పల్, అక్టోబర్ 15 (జనస్వరం) : ఉప్పల్ నియోజకవర్గం, మీర్పేట్, హెచ్.బి కాలనీ, కృష్ణానగర్ జనసేన పార్టీ నాయకులు కొల్లు.నరేష్ నాయుడు ఆధ్వర్యంలో క్రియాశీలక సభ్యత్వ కిట్లను పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కొల్లు నరేష్ నాయుడు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ పెద్ద మనసుతో జనసేన పార్టీ కార్యకర్తలను దృష్టిలో పెట్టుకొని వాళ్ళ కుటుంబాలకు అండగా నిలిచేందుకు ఈ ప్రమాద బీమా ఇన్సూరెన్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇలాంటి మానవత్వం గల మహోన్నతమైన దేశభక్తి గల నాయకుడు పెట్టిన జనసేన పార్టీని తెలంగాణ రాష్ట్రంలో గ్రామ స్థాయిలో, పట్టణంలో పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు రామాంజనేయులు, నరేష్, రాంబాబు, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

క్రియాశీలక సభ్యత్వ కిట్ల పంపిణీ

సత్తుపల్లి, అక్టోబర్ 15 (జనస్వరం) : బండి నరేష్ ఆధ్వర్యంలో సత్తుపల్లి కళాభారతి ఆడిటోరియంలో క్రియాశీల సభ్యత్వ కిట్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి సత్తుపల్లి వివిధ మండలాల నుండి కార్యకర్తలు హాజరు అయ్యారు. వన్ కళ్యాణ్ పెద్ద మనసుతో జనసేన పార్టీ కార్యకర్తలను దృష్టిలో పెట్టుకొని వాళ్ళ కుటుంబాలకు అండగా నిలిచేందుకు ఈ ప్రమాద బీమా ఇన్సూరెన్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గ అధ్యక్షులు శివాజి మిరియాల, ప్రధాన కార్యదర్శి కొమ్మగిరి శరత్, ఆర్గనైజింగ్ సెక్రటరీ జయచంద్ర గుప్త, అనిల్ సూరిశెట్టి, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ జబీర్ సయ్యద్, విద్యార్థి విభాగ నియోజకవర్గ నాయకులు కౌశిక్, సత్తుపల్లి మండల ప్రధాన కార్యదర్శి శివ, వైస్ ప్రెసిడెంట్ సింగపోగు అప్పారావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ వేణు నూతల అనూష, దార్ల రవి వర్మ, సెక్రటరీ సైఫ్ అలీ ఖాన్, వలపుల నాగబాబు పాల్గొన్నారు.

ధర్నా చౌక్ కోసం ఎస్పీకి జనసేన నాయకుల వినతి

తిరుపతి, అక్టోబర్ 15 (జనస్వరం) : ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ.. ప్రభుత్వం అవలంభించే ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజాస్వామ్య బద్ధంగా ఆందోళనలు చేసేందుకు తిరుపతిలో ఓ ధర్నా చౌక్ ను ఏర్పాటు చేయాలని ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ జిల్లా ఎస్పీ పరమేశ్వరరెడ్డికి విన్నవించారు. ఆదివారం ఆయన జనసేన, టిడిపి నేతలతో వెళ్లి ఎస్పీకి వినతిపత్రం సమర్పించారు. తిరుపతిలో ప్రతిపక్షాలు నిరసనలు, ధర్నాలు చేసేందుకు అనువైన ప్రాంతం లేదని అందుకోసం ఒక ధర్నా చౌక్ ను ఏర్పాటు చేయాలని కోరారు. దిష్టిబొమ్మలు దగ్ధం చేసినా, మీడియా సమావేశాలు ఏర్పాటు చేసిన సెక్షన్ 307 కింద కేసులు పెడుతున్నారన్నారు. ప్రజా సమస్యలపై పోరాటం చేయడం ప్రతిపక్షాలకు రాజ్యాంగం కల్పించిన హక్కని ఆయన అన్నారు. ప్రతిపక్షాలు చేసే శాంతియుత ఆందోళనలకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందుకు కలగకుండా అన్ని పార్టీలకు ధర్నా చౌక్ కోసం ఓ స్థలాన్ని ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. ఈ కార్య క్రమంలో జనసేన పార్టీ పీఏసీ సభ్యులు, ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు డా.పసుపులేటి హరిప్రసాద్ వెంట మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, జనసేన తిరుపతి ఇంచార్జ్ కిరణ్ రాయల్, నగర అధ్యక్షులు రాజారెడ్డి, టీడీపీ తిరుపతి పార్లమెంటరీ ఇంచార్జ్ నరసింహయాదవ్, ఆర్సీ మునికృష్ణ, జనసేన జిల్లా కార్యదర్శి ఆనంద్, నగర నాయకులు రవి,రాజేష్ ఆచారి జనసైనికులు వీరమహిళలు పాల్గొన్నారు.

కదిరి జనసేన పార్టీలో పలువురు చేరిక

కదిరి, అక్టోబర్ 15 (జనస్వరం) : టౌన్‌కు చెందిన పలువురు జనసేన పార్టీ సిద్ధాంతాలు, అద్యక్షులు పవన్ కళ్యాణ్ వ్యక్తిత్వం, ఆయన ప్రజల కోసం పరితపించే మనస్తత్వం నచ్చి పార్టీలో చేరారు. వారికి ఇంచార్జీ భైరవ ప్రసాదు, టౌన్ అధ్యక్షుడు చలపతి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. వారూ మాట్లాడుతూ జనసేన పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. పార్టీలో చేరిన వారిలో లోకేష్, పవన్ కుమార్, సునీల్, నిరంజన్, రమణ, చైతూ, బాబూ, కుమార్ తదతరులు చేరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు రవీంద్ర, ఆశ్వర్త కుమార్, నల్లచెరువు మండల కన్వీనర్ రవికుమార్, టౌన్ ఉపాధ్యక్షుడు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శులు అంజిబాబు, ప్రతాప్, కార్యదర్శి నాగమణి, రాజేంద్ర ప్రసాద్, శ్రీనాథ్, భాస్కర, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

భగత్ సింగ్ కాలనీలో భద్రతా చర్యలు చేపట్టండి

- నత్త నడకన పెన్నా రివిట్మెంట్ పనులు

నెల్లూరు, అక్టోబర్ 15 (జనస్వరం) : నగరంలోని 53, 54 డివిజన్ల పరిధిలో ఉన్న భగత్ సింగ్ కాలనీలో జరుగుతున్న పెన్నా నది రివిట్మెంట్ పనుల్లో భాగంగా ముందస్తు భద్రత చర్యలు చేపట్టాలని జనసేన నెల్లూరు నగర అధ్యక్షుడు దుగ్గిశెట్టి సుజయ్ బాబు అన్నారు. ఆదివారం ఆయన జన సైనికులతో కలిసి రివిట్మెంట్ పనులు జరుగుతున్న ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గత ఏడాది నవంబర్ నెలలో ఇదే ప్రాంతాన్ని తాము సందర్శించడం జరిగిందన్నారు. 3వేల పై చిలుకు ప్రజలు ఈ ప్రాంతంలో నివాసం ఉంటున్నారన్నారు. రివిట్మెంట్ పనులు జరుగుతున్న సందర్భంగా నదిలో పిల్లలు పడిపోయే ప్రమాదం జరుగుతుందని, తాము ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామన్నారు. అయినా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ఆరు నెలల క్రితం ఇద్దరు పిల్లలు ఆడుకునేందుకు వెళ్లి ఆ గుంటల్లో చిక్కుకున్నారని, వారిని రక్షించేందుకు వారి తల్లులు వెళ్లి మృత్యువాత పడ్డ విషయాన్ని ఆయన గుర్తు చేశారు. నాలుగు కిలోమీటర్ల మేర రివిట్టర్మెంట్ వాల్ కట్టాల్సి ఉండగా, కేవలం అర కిలోమీటర్ మాత్రమే పనులు ప్రారంభించారని, అవి కూడా నత్తనడకన సాగుతున్నాయని, అవి పూర్తి అయిన పాపాన పోలేదని విమర్శించారు. మరో నెలలో వర్షాకాలం ప్రారంభం అవుతుందని, సోమశిల నుంచి అధిక నీరు వచ్చే ప్రమాదం ఉందని, వెంటనే పనులు త్వరగా చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. వైసీపీ ప్రభుత్వం కక్ష సాధింపు రాజకీయాలు పక్కనపెట్టి ఓట్లు వేసిన ప్రజల సమస్యలు పరిష్కరించాలని అన్నారు. వెంటనే సైడ్ వాల్ నిర్మాణం చేపట్టాలని, లేనిపక్షంలో జనసేన ఆధ్వర్యంలో భిక్షాటన చేసి అయినా, చందాలు దండి పనులు చేసేందుకు వెనకాడ బోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి షేక్ ఆలియా, నగర ప్రధాన కార్యదర్శి ఖంతర్, డివిజన్ ఇంచార్జిలు సుల్తాన్ బాషా, రాము, ఇంతియాజ్, వినయ్. జనసైనికులు తహసీన్, గణేష్, అఫ్రోజ్, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

రక్తదాతలు నిజమైన దేవుళ్ళు

గుంతకల్, అక్టోబర్ 15 (జనస్వరం) : పద్మభూషణ్ చిరంజీవి, జనసేనాని పవన్ కళ్యాణ్ సేవాస్ఫూర్తితో మెగా సుప్రీం హీరో సాయిధరమ్ తేజ్ జన్మదినం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాయి ధరంతేజ్ యువత అధ్యక్షుడు పవర్ శేఖర్, పట్టణాధ్యక్షుడు పామయ్య అధ్యక్షతన అనంతపురం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి వాసగిరి మణికంఠ ముఖ్యఅతిథిగా గుంతకల్ పట్టణం స్థానిక గోపి బ్లడ్ బ్యాంక్ నందు "మెగా రక్తదాన శిబిరం" పెద్ద ఎత్తున జరిగింది. ఈ సందర్భంగా వాసగిరి మణికంఠ మాట్లాడుతూ రక్తదానం చేయడాన్ని ఒక మహా యజ్ఞంగా భావించి రక్తదానం చేయడంలో ఎందరినో చైతన్యవంతుల్ని చేసిన స్ఫూర్తి ప్రదాత చిరంజీవి, జనహితం కోసం జనసేన పార్టీని స్థాపించి నిత్యం ప్రజల పక్షాన పోరాటం చేస్తున్న జనసేనాని పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో వీరి అడుగుజాడల్లో నిత్యం నడిచే సాయి ధరమ్ తేజ్ అభిమానులు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో యువకులు, రక్తదాతలు ఎంతో ఉత్సాహంతో 141 మందికి పైగా రక్తదానం చేసి నవ జీవన స్ఫూర్తి దాతలుగా నిలవడం ఎంతో గర్వకారణమని రక్తదాతల సేవ స్ఫూర్తిని కొనియాడారు. రక్తం ఉత్పత్తి చేసే వస్తువు కాదని, మానవ శరీరంలో సహజంగా తయారవుతుందని, అందుకే రక్తాన్ని రక్తదానం వల్లనే మరొకరికి అందివ్వగలమని, రక్త దానం చేయడం కొద్ది నిమిషాల పని, ఇది మరొకరికి జీవితాన్ని ప్రసాదిస్తుంది. కాబట్టి రక్తదానం చేయడానికి ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా చేసుకోవాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు బండి శేఖర్, కురువ పురుషోత్తం బీజేపీ నాయకులు మంజుల వెంకటేష్ చిరంజీవి యువత అధ్యక్షులు పాండు కుమార్, కొనకొండ్ల శివ, ఆటో రామకృష్ణ, రామకృష్ణ, ఆటో కృష్ణ, మంజునాథ్, అమర్నాథ్, బర్మశాల శేఖర్, శివకుమార్, ఆటో బాషా, మతం వీరేష్, కసాపురం మారుతి, ఆటో రామంజి, సూర్యనారాయణ, అనిల్ కుమార్, అల్లు రవి కాపు సంక్షేమ సేన నాయకులు రంగా రాయల్, అఖిల్ రాయల్, హరీష్ రాయల్, కసాపురం వంశీ, బ్లడ్ డోనర్స్ హనుమంత్, నాసిర్, హరీష్, అల్లు మధు, వెంకీ స్వచ్ఛందంగా పెద్ద ఎత్తున రక్తదాతలు పాల్గొన్నారు.

క్రియాశీలక సభ్యత్వ కిట్ల పంపిణీ

నూజివీడు, అక్టోబర్ 15 (జనస్వరం) : జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు నూజివీడు నియోజకవర్గం నూజివీడు పట్టణంలో జనసేన సభ్యత్వ కిట్లు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ ముఖ్యఅతిథిగా నూజివీడు నియోజకవర్గ జనసేన నాయకులు బర్మా ఫణిబాబు చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ముందుగా మరణించిన క్రియశీలక కార్యకర్తలను స్మరిస్తూ మౌనం పాటించి నివాళులు అర్పించి అనంతరం నియోజకవర్గ నాయకులు బర్మా ఫణి బాబు చేతుల మీదుగా నియోజకవర్గంలోనే అత్యధికంగా 423 సభ్యత్వాలు చేసిన పాశం నాగబాబును సన్మానించడంతో పాటు పట్టణ నాయకులు తోట వెంకట్రావు, సూరిసెట్టీ శివ, ఏనుగుల చక్రి, తొమ్మండ్రు అశోక్ లను జనసేన నాయకులు, కార్యకర్తల సమక్షంలో సత్కరించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ అధినేత పవన్ కళ్యాణ్ ముందు కార్యకర్తల సంక్షేమం కోసం పెట్టిన ఇన్సూరెన్స్‌తో కూడిన సభ్యత్వ నమోదు కార్యక్రమం దేశంలోనే గొప్పదని కొనియాడారు. అనంతరం కిట్లు పంపిణీ చేసి బర్మా ఫణి బాబు మాట్లాడుతూ జనసేన నాయకులు, కార్యకర్తలు రాబోయే రోజుల్లో నూజివీడులో జనసేన పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నూజివీడు సీనియర్ నాయకులు ఏనుగుల వెంకటేశ్వరరావు, కాపు సంక్షేమ సేన నూజివీడు టౌన్ నాయకులు సింగంశెట్టి బాలకోటయ్య, తిరుమల శెట్టి మల్లి కార్జున రావు, నాగేశ్వరరావు, నూజివీడు జనసేన నాయకులు తోట వెంకటరావు, పాశం నాగబాబు,సూరిశెట్టి శివ, ఏనుగుల చక్రి, నాయుడు కిషోర్, గొల్లపల్లి శ్రీకాంత్, పసుపులేటి బంగారయ్య, గొల్లపల్లి గిరి, దద్దనాల శివ, మందా శివరామకృష్ణ, కుండేటి.వీరాంజనేయులు, జ్యోతులశివ,షేక్ దాదా, షేక్ హుస్సేన్, సయ్యద్ ఇమ్రాన్, బావిశెట్టి వీరయ్య, ఏనుగుల.శ్రీకాంత్, ఏనుగుల కిషోర్, మేకల.అమర్నాథ్, హరీష్, కడియం శ్రీను, నలా.అశోక్ కుమార్, మరియు నూజివీడు రూరల్ వైస్ ప్రెసిడెంట్ తొమ్మండ్రు అశోక్ కుమార్, షేక్ బిలాల్, అనిల్ పండు, గిరి సురేంద్ర, మంతెన కళ్యాణ్, నాయుడు వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

మెగా ఫ్యాన్స్ ఆధ్వర్యంలో

సాయిధరమ్ తేజ్ జన్మదిన వేడుకలు

ఎమ్మిగనూరు, అక్టోబర్ 15 (జనస్వరం) : తాలూకా అధ్యక్షులు రాహుల్ సాగర్ ఎమ్మిగనూరు తాలూకా మెగా ఫ్యాన్స్ సేవా సమితి ఆధ్వర్యంలో స్థానిక వేదాస్ వృద్ధాశ్రమం నందు నిత్యాసర సరుకులు పంపిణీ చేశారు. సుప్రీం హీరో సాయి ధరమ్ తేజ్ జన్మదినం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తాలూకా అధ్యక్షులు రాహుల్ సాగర్ కార్యదర్శి భరత్ సాగర్ మాట్లాడుతూ పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ మంచితనాన్ని, మానవత్వాన్ని పెంచుతున్న సుప్రీం హీరో ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకోవాలని కోరారు. భవిష్యత్తులో ఆయన చేపట్టబోయే సేవా కార్యక్రమాలు అయితేనేమి సినిమాలు అయితేనేమి విజయం సాధించాలని కలియుగ ఆరాధ్య దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి కృపా కటాక్షం ఎల్లప్పుడు సుప్రీం హీరో సాయిధరమ్ తేజ్‌పై ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో రమేష్, చైతన్య, శివ, రాము పాల్గొన్నారు.

క్రియా శీలక సభ్యత్వ కిట్లు పంపిణీ

కళ్యాణదుర్గం, అక్టోబర్ 15 (జనస్వరం) : కంబదూరు మండలం కదిరి దేవరపల్లి గ్రామంలో జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ కిట్లు పంపిణీ కార్యక్రమం జరిగింది. మండల నాయకులు వెంకటేష్ ఆధ్వర్యంలో కంబదురు మండలం కదిరిదేవరపల్లి గ్రామంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెంబర్షిప్ తీసుకున్న వారికి జనసేన బ్యాగు గాజు గ్లాసు ఐడి కార్డు నోటు పుస్తకం అందజేయడం జరిగింది. మెంబర్షిప్ తీసుకున్న వారికి అనుకోని సంఘటనల వల్ల ఏదైనా ప్రమాదం సంభవిస్తే హాస్పిటల్ ఖర్చులకోసం 50 వేల రూపాయలు ఒకవేల మరణించిన యెడల ఐదు లక్షలు చెక్కు నామినీకి అందజేయడం జరుగుతుందని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమం అనంతరం జనసేన టిడిపి పార్టీల నాయకులు ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసుకొని రాబోయే ఎన్నికల్లో ఏ విధంగా ముందుకు వెళ్లాలో అని అనేక అంశాల గురించి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి బాల్యం రాజేష్, కంబదూరు మండల అధ్యక్షుడు చంద్రమౌళి, మండల ఉపాధ్యక్షులు వడ్డే శ్రీనివాసులు.గాజుల శ్రీనివాసులు, తిప్పేస్వామి, రామ్ ప్రసాద్, మణికంఠ, సురేష్, నరేష్, మంజునాథ రెడ్డి, అశోక్, ప్రకాష్, మంజు, గోపాల్, నరసింహమూర్తి, అజయ్, జగపతి, వంశీ వీర మహిళలు షేక్ తార, శ్రావణి టీడీపీ నాయకులు పీజీ రామకృష్ణ, గొల్లరామకృష్ణ, ఆంజనేయులు, హేమంత్, మహేంద్ర, నాగేంద్ర, భాస్కర్ రెడ్డి, మొదలైన జనసైనికులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

ఎమ్మార్పీఎస్ న్యాయమైన పోరాటానికి జనసేన మద్దతు

వేమూరు, అక్టోబర్ 15 (జనస్వరం) : ఎమ్మార్పీఎస్ న్యాయమైన పోరాటానికి జన సేన పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని జనసేన పార్టీ నాయకులు సోమరౌతు బ్రహ్మం తెలియజేశారు. ఆదివారం మండలంలోని వరహపురం చదలవాడ వెళ్ళ బాడు గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ నాయకులతో కలిసి పర్యటించారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ తలపెట్టనున్న మాదిగల విశ్వరూప ప్రదర్శన సభను జయప్రదం చేయాలని అదేవిధంగా ఎమ్మార్పీఎస్ పోరాటానికి మద్దతు తెలిపిన జనసేన పార్టీకి అండగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. జనసేన నేత పవన్ కళ్యాణ్ మాదిగల న్యాయం పరమైన కోర్కెలు పరిష్కారం కోసం తన వంతు సహకారం అందిస్తారని విజ్ఞప్తి చేశారు. ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జ్ దేవదాసు మాదిగ మాట్లాడుతూ మాదిగల విశ్వరూప సభ విజయవంతానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు యల్లమాటి దాసు మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు ఆలపాటి రాజేష్ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

డిఫెండింగ్ ఛాంపియన్‌కు షాక్..

ఇంగ్లాండ్‌ను చిత్తుగా ఓడించిన అఫ్గానిస్థాన్

దిల్లీ : డిఫెండింగ్ ఛాంపియన్ ఇంగ్లాండ్ కు షాక్! ప్రపంచకప్‌లో పసికూన అఫ్గానిస్థాన్ చేతిలో ఇంగ్లిష్ జట్టు చిత్తుగా ఓడింది. బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో విఫలమైన ఇంగ్లాండ్ ఘోర పరాజయాన్ని చవిచూసింది. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన అఫ్గాన్ 49.5 ఓవర్లలో 284 పరుగులకు ఆలౌటైంది. అనంతరం లక్ష్యఛేదనకు దిగిన ఇంగ్లాండ్.. అఫ్గాన్ స్పిన్నర్ల ధాటికి 40.3 ఓవర్లలో 215 పరుగులకు కుప్పకూలింది. దీంతో అఫ్గాన్ 69 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. మహ్మద్ నబీ (2/16), ముజీబుర్ రెహ్మాన్ (3/51), రషీద్‌ఖాన్ (37/3) ప్రత్యర్థి జట్టును గట్టి దెబ్బకొట్టారు. ఇంగ్లాండ్ బ్యాటర్లలో హ్యారీ బ్రూక్ (66బీ 61 బంతుల్లో 7 ఫోర్లు, 1 సిక్స్) ఒక్కడే పోరాడాడు. డేవిడ్ మలన్ (32) పరుగులు చేశాడు. జానీ బెయిర్ స్టో (2), జో రూట్ (11), జోస్ బట్లర్ (9), లియామ్ లివింగ్ స్టోన్ (10), సామ్ కరన్ (10) వరుసగా పెవిలియన్ బాటపట్టారు. ఆఖర్లో బెయిండర్లు ఆదిల్ రషీద్ (20బీ 13 బంతుల్లో 2 ఫోర్లు), మార్క్‌వుడ్ (18బీ 22 బంతుల్లో 3 ఫోర్లు), రీస్ టాప్లీ (15లిబీ 7 బంతుల్లో 3 ఫోర్లు) పోరాడినా ఇంగ్లాండ్‌కు ఓటమి తప్పలేదు.

స్పిన్నర్ల ధాటికి విలవిల

లక్ష్యఛేదనకు దిగిన ఇంగ్లాండ్‌కు ఆది నుంచే షాక్‌లు తగిలాయి. ఇన్నింగ్స్‌లో రెండో ఓవర్‌లో తొలి బంతికి జానీ బెయిర్‌స్టోను పేసర్ ఫారూఖీ వికెట్ల ముందు దొరకబుచ్చుకోవడంతో ఇంగ్లాండ్ పతనం మొదలైంది. వన్‌డౌన్‌లో వచ్చిన జో రూట్‌ను స్పిన్నర్ ముజిబుర్ రెహ్మాన్ అద్భుతమైన బంతితో క్లీన్‌బౌల్డ్ చేశాడు. తర్వాత వచ్చిన బ్రూక్ నిలకడగా ఆడగా.. మిగతా బ్యాటర్లు వరుసగా పెవిలియన్ బాటపట్టారు. ఓపెనర్ డేవిడ్ మలన్‌ను నబీ వెనక్కి పంపాడు. మలన్.. ఇబ్రహీం జాద్రాన్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. తర్వాత వచ్చిన బట్లర్‌ను నవీనుల్ హక్ చక్కటి ఇన్‌స్వింగర్‌తో క్లీన్‌బౌల్డ్ చేశాడు. రషీద్‌ఖాన్ బౌలింగ్‌లో లివింగ్‌స్టోన్ ఎల్బీడబ్ల్యూగా వెనుదిరిగాడు. ఈ క్రమంలో బ్రూక్ ఒక్కడే ఒంటరి పోరాటం చేస్తూ అర్ధ శతకం పూర్తి చేసుకున్నాడు. నబీ బౌలింగ్‌లో సామ్‌కరన్ స్లిప్‌లో రహ్మత్ షాకు చిక్కాడు. తర్వాత ముజీబుర్ వరుస ఓవర్లలో క్రిస్ వోక్స్ (9), హ్యారీ బ్రూక్‌లను వెనక్కి పంపాడు. వోక్స్ స్లిప్‌లో రహ్మత్ షాకు చిక్కగా.. వికెట్ కీపర్ ఇక్రమ్‌కు బ్రూక్ క్యాచ్ ఇచ్చాడు. టెయిలెండర్లు ఆదిల్ రషీద్, మార్క్‌వుడ్‌లను రషీద్‌ఖాన్ తన వరుస ఓవర్లలో వెనక్కి పంపడంతో ఇంగ్లాండ్ ఆలౌటైంది. అఫ్గానిస్థాన్ బ్యాటర్లలో ఓపెనర్ రెహ్మానుల్లా గుర్బాజ్ (80, 57 బంతుల్లో 8 ఫోర్లు, 4 సిక్స్‌లు) మెరుపులు మెరిపించాడు. మిడిల్ ఆర్డర్ బ్యాటర్ ఇక్రమ్ (58, 66 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్) అర్ధ శతకం బాదాడు. చివర్లో ముజిబుర్ రెహ్మాన్ (28, 16 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్) దూకుడుగా ఆడాడు. ఇంగ్లాండ్ బౌలర్లలో ఆదిల్ రషీద్ 3, మార్క్ వుడ్ 2, లివింగ్ స్టోన్, జోరూట్, టాప్లీ ఒక్కో వికెట్ పడగొట్టారు.

World Cup Points Table

Team	P	W	L	NR	NRR	Pts
India	3	3	0	0	+1.821	6
New Zealand	3	3	0	0	+1.604	6
South Africa	2	2	0	0	+2.360	4
Pakistan	3	2	1	0	-0.137	4
England	3	1	2	0	-0.084	2
Afghanistan	3	1	2	0	-0.652	2
Bangladesh	3	1	2	0	-0.699	2
Sri Lanka	2	0	2	0	-1.161	0
Netherlands	2	0	2	0	-1.800	0
Australia	2	0	2	0	-1.846	0

Owned by : Sake Naresh (Chairman) - 9642067900, Managed by : Jammu Sai Kalyan (Managing Director) - 7013030690, Mahendra (Sub editor) - 9866140211 REGD NO : APTEL 16144, Mail Id : janaswaramnews@gmail.com Dr.no : 9-35-4A, Illipilli Narasimha Rao Street, Opp KBN College, Kothapeta, Vijayawada - 520001.